సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం 9, ఏప్రిల్ 2025 8 పేజీలు

# మహిళలకు ఆహార భద్రతపై శిక్షణ నిర్వహించాలి

- ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి
- ప్రజల ఆరోగ్యం కాపాడటానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- జిల్లాస్థాయి సలహా కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





2లో



# సీసీ రోడ్లపై "హా"స్య"వాసి

- గోదారి ఇసుక మాటేలేదు..
- వాగులో దుబ్బతో నిర్మాణం
- నాణ్యతా ప్రమాణాలకు పూర్తిగా తిలోదకాలిచ్చిన గుత్తేదార్లు
- ఖమ్మం రూరల్లో రూ.13 కోట్ల రోడ్ల పనుల్లో ఇష్టారాజ్యం
- కళ్లెదుటే లోపం కనిపిస్తున్నా కళ్లు మూసుకున్న అధికారగణ



వివరాలు 2 లో..

ఖమ్మం రూరల్, మేజర్ న్యూస్: సిమెంట్ కాంక్రీట్ రోడ్లు అంటే పది కాలాల పాటు మన్నిక ఉంటుందని అర్థం... బీటీ రోడ్డుతో పోల్చితే సీసీ రోడ్డు ఎక్కువ ఏళ్లు నిలస్తుంది... అందుకే గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికే ప్రభుత్వం అమిత ప్రాధాన్యం ఇస్తుంది... అయితే సర్కారు ఉద్దేశం సరైనదే అయినా ఇక్కడ అధికారుల ఏమరపాటు, గుత్తేదారుల కక్కుర్తి వెరసి సీసీ రోడ్లు కాస్తా మన్నికలేని మట్టి రోడ్లుగా మారిపోతున్నాయి. ఖమ్మం రూరల్ మండలంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్లు అస్తవ్యస్తంగా మారాయి. రూ.13 కోట్లు వెచ్చించి నిర్మిస్తున్న ఈ -రోడ్లపై పర్యవేక్షణ కరువై ఎందుకూ పనికి రాకుండా పోయే పరిస్థితి కనిపిస్తోంది.

# పేరు గొప్ప ఊరు దిబ్బ



సింగరేణి క్యాంటీన్ ఆహారంలో ఇసుక,ఈగలు ,బొద్దింకల విహారం.

నాణ్యత మైన ఆహారం పెట్టండి మహాప్రభువు అని వేడుకుంటున్న సింగరేణి ఉద్యోగులు.



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ : సింగరేణి లో గెలిచిన సంఘాలు ఏ ఐ టి యు సి ఐ ఎన్ టి యు సి సంఘాల పరిస్థితి పెరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టు గా మారింది . స్థానిక జివిఆర్ ఓసి క్యాంటీన్ లోని ఆహారంలో ఇసుక ,ఈగలు , బొద్దింకలు , చీమలు వీర విహారం చేస్తున్న తరుణంలో సింగరేణి ఉద్యోగులు ఇంతటి ఘనమైన చరిత్ర గల సింగరేణి సమస్తలో నాణ్యతమైన ఆహారం అందించడానికి కరివైపోతుంది అని తమ బాధని వ్యక్తం చేస్తున్నారు సింగరేణి ఉద్యోగులు . ఇంతటికీ అదేమిటంటే సత్తుపల్లి జివిఆర్ ఓసి క్యాంటీన్ లోసింగరేణిలో కార్మికుల ఆరోగ్యం కోసం సింగరేణి కంపెనీ ఎంతో వ్యయం వెచ్చించి కార్మికుల కోసం క్యాంటీన్ టెండర్ ఇచ్చి తీసుకువస్తే కాంటీన్ లో ఆహారం లో ఇసుక, పురుగులు కనిపించడం బాధాకరం . కార్మికులు ప్రతి రోజు తినే ఆహారంలో సరైన నాణ్యత అనుకరణ పాటిస్తేనే ఆరోగ్యంగా డ్యూటీ చేస్కుంటారు.

2లో

# పోషణ పక్షం సమన్వయంతో నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్‌న్యూస్)- జిల్లాలో పోషణ పక్షం (పోషణ పక్వాడ) కార్యక్రమాన్ని అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో మహిళ, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో పోషణ పక్షం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. 2వ పేజీలో...

# పోషణ పక్షం సమన్వయంతో నిర్వహించాలి



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ ఆరోగ్య తెలంగాణలో భాగంగా పోషణ పక్షాన్ని ఈ నెల 8 నుంచి 22 వరకు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమం నిర్వహణ లక్ష్యం ప్రధానంగా బలహీనంగా, పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, చిన్నపిల్లలు , కౌమారదశలో ఉన్న బాలికలను గుర్తించి ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల సమన్వయం అవసరమని చెప్పారు. పోషణ లోపం నివారణలో భాగంగా ఏ గ్రామంలోనూ పోషక లోపం ఉండకుండా చేయాలనే ప్రధాన భావంతో విజయవంతం చేసి పరిపూర్ణ ఆరోగ్యవంతం తయారు చేయాలని చెప్పారు. వైద్యశాఖ అధికారులు జిల్లాలో పోషక లోపం ఉన్న గర్భిణీల వివరాలను ఐసిడిఎస్ వారికి అందించాలని వారు వారికి సరైన పోషక ఆహారం అందించాలని ఆదేశించారు. ఈ విధంగా ఐసిడిఎస్ వారు పోషకాహార లోపం, ఎత్తు తక్కువగా ఉన్న పిల్లల వివరాలను వైద్య శాఖ అధికారులకు అందించాలని వారు వారికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ పోషకాహార మేళాలో భాగంగా, వివిధ రకాల పోషకాహార వంటకాల ప్రదర్శనను ఏర్పాటు చేయాలన్నారు. ఈ వంటకాలు గర్భిణీలు, బాలింతలు మరియు ప్రీస్కూల్ పిల్లల ఆరోగ్యానికి ఉపయోగపడేలా రూపొందించాలని తెలిపారు. ఈ మేళాలో పోషకాహార నిపుణులు పాల్గొని ప్రజలకు పోషకాహారంపై సలహాలు అందించాలన్నారు. పోషకాహార మేళాలో, వివిధ రకాల పోషకాహార ఉత్పత్తులను విక్రయించాలని, ఈ ఉత్పత్తులు గర్భిణీలు, బాలింతలు, ప్రీస్కూల్ పిల్లల ఆరోగ్యానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి తెలిపారు . ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, నగరంలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్, బస్తీ దవాఖానాలలో హిమోగ్లోబిన్ పరీక్షా వైద్య శిబిరాన్ని నిర్వహించాలన్నారు. 12 సంవత్సరాల బాలికల నుంచి 55 సంవత్సరాల మహిళల అనారోగ్య సమస్యలను గుర్తించి, వారికి అవసరమైన మందులు పంపిణీ చేయాలన్నారు. అనంతరం పోషణ పక్షం వాల్ పోస్టర్ ను కలెక్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మహిళ సంక్షేమ అధికారి లేనినా, వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌ఫెడ్ డివిజనల్ కార్యాలయం వద్ద రైతుల ధర్నా

### పామాయిల్ బోర్డు ఏర్పాటు చేయాలి

### నూనెసుద్ధి యూనిట్ ఏర్పాటు చేయాలి



**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–** తెలంగాణ పామాయిల్ రైతు సంఘం ఆధ్వర్యంలో పామాయిల్ రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నారంవారిగూడెం ఆయిల్‌ఫెడ్ డివిజనల్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘ నాయకులు పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని కార్యాలయంలో అందజేసారు. ఈ సందర్భంగా రైతు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆయిల్ పామ్ తోటలు విస్తరిస్తుండగా ప్రస్తుతం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో లక్ష ఎకరాలకు పైగా తోటలు వేసిన రైతులు 24వేలకు మందికి పైగా ఉన్నారన్నారు. అశ్వారావుపేట, అప్పారావుపేట ఫ్యాక్టరీల పరిధిలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆయిల్ ఫెడ్ రైతుల ద్వారా వస్తున్న రెండున్నర లక్షల మెట్రిక్ టన్నుల గెలల నుండి దాదాపుగా అరవై వేల మెట్రిక్ టన్నుల క్రూడ్ పామాయిల్ ఉత్పత్తి అవుతుందని రామన్న కొద్ది కాలంలో ఇంకా తోటలు పెరిగి, భారీగా గెలలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందన్నారు. అందువలన ఈ రెండు ఫ్యాక్టరీల పరిధిలో రిఫైనరీ(నూనె శుద్ధి) యూనిట్ ఏర్పాటు చెయ్యాలని, ఐఐఓపీఆర్ ద్వారా పరిశోధనా కేంద్రం ఏర్పాటు చెయ్యాలని, ఎనిమిది సంవత్సరాల వయస్సు కలిగిన మొక్కలు గెలలు రాక ఇబ్బందులు పడుతున్న బాధిత రైతులకు నష్టపరిహారం ఇప్పించాలని, తెలంగాణ రాష్ట్రంలో అయిల్పామ్ బోర్డు ఏర్పాటు చేసి రైతులకు వస్తున్న సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని, ఆయిల్ ఫెడ్ కోఆపరేటివ్ ఫెడరేషన్ కాబట్టి ఇందులో భాగస్వాములైన రైతులతో సమావేశాలు ఏర్పాటు చెయ్యాలని, రైతుల భాగస్వామ్యంలో 75.25% వాటా కలిగిన రైతులకు ఎప్పటికప్పుడు కనీసం సంవత్సరానికి రెండు సార్లు అయినా మహాజన సభ ద్వారా ఆదాయ వ్యయాలు పారదర్శకంగా వివరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు తుంబూరు మహేశ్వరెడ్డి, కొక్కెరపాటి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

### పట్టణ పేదరిక నిర్మూలనకు పాలకులు కార్యాచరణ రూపొందించాలి

### ఉపాధి హామీ పథకాన్ని పట్టణ పేదలకు వర్తింప చేయాలి

### అర్హులైన వారందరికీ రాజీవ్ యువ వికాస పథకం అందించాలి

### సిపిఐ శత వసంతోత్సవాలు పార్టీ విస్తరణకు దోహదపడాలి

### సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** అధికారం చేపట్టిన నుంచీ ధరలు అమాంతం పెంచుకుంటూ పోతున్న కేంద్ర ప్రభుత్వానికి దేశ ప్రజలు బుద్ధి చెప్పాలని, పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం డిమాండ్ చేశారు. పట్టణ పరిధిలోని ఒడ్డుగూడెం సీపీఐ శాఖ మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ తను ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రోజు నుండి పేదోడి కష్టార్జితాన్ని తన మిత్రులైన ఆదా నీ అంబానీ లాంటి అనేక కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టటమే తన ధ్యేయంగా పెట్టుకొని పరిపాలన కొనసాగిస్తున్నాడని విమర్శించారు. నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన తర్వాత ఇప్పటివరకు గ్యాస్ ధరలు 225% పెంచి మహిళలను మళ్లీ కట్టెల పొయ్యి వైపు వెళ్లే విధంగా చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. పట్టణ ప్రాంతాలలో పేదరిక నిర్మూలనకు పాలకులు కార్యచరణ రూపొందించి, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం అమలు చేస్తున్నట్టు పట్టణ ప్రాంతాల్లో ఉండే పేదలకు వర్తింవజేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన రాజీవ్ యువ వికాస పథకం లో పైరవీలకు తావు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి కోరారు. వందేళ్లగా పేద ప్రజల పక్షాన పోరాటాలు చేస్తూ సీపీఐ శతవసంతాలు వేడుకలు సందర్భంగా ఈ ఉత్సవాలను ప్రతి వార్డులో ఘనంగా నిర్వహించాలని, తద్వారా పట్టణంలో మరింత పార్టీ విస్తరణకు శతవసంతాల ఉత్సవాలు దోహదపడాలని పిలుపునిచ్చారు. స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు నియోజకవర్గని అన్ని విధాల అభివృద్ధి చేయటానికి కృషి చేస్తున్నారని తెలిపారు. అనంతరం ఒడ్డుగూడెం సిపిఐ నూతన శాఖ కార్యదర్శిగా జి రవి, సహాయ కార్యదర్శిగా మడుపు వెంకట్ తో పాటు 15 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, పట్టణ సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్, ఏఐటీయూసీ నాయకులు మడుపు ఉపేంద్ర చారి, వైఎస్ గిరి, గోపాల్ రావు, వెంకటేశ్వర్లు, రామాచారి, శ్రీను, నాగమణి, కృష్ణవేణి, లక్ష్మి, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లపై "హస్త"వాసి

మొదటి పేజీ తరువాయి





ఖమ్మం రూరల్ మండలంలోని 20 గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎన్ఆర్ ఈజీఎస్ నిధులను కేటాయించారు. రూ.13 కోట్లను వెచ్చించి నిర్మిస్తున్న ఈ రోడ్ల నాణ్యతా ప్రమాణాలకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతున్నాయి. సీసీ రోడ్లకు నిబంధనల ప్రకారం గోదావరి ఇసుకనే వాడాల్సి ఉండగా కాంట్రాక్టర్లు వాగులో లభించే ఇసుకను వాడుతూ నిర్మాణం చేపడుతున్నారు. ఈ ఇసుక కనీసం ఇంటి నిర్మాణానికి కూడా పనికొచ్చేలా లేదు. అలాంటి ఇసుకను పది కాలాల పాటు మన్నిక ఉండాల్సిన సీసీ రోడ్డు నిర్మాణంలో వాడుతున్న తీరు విస్మయానికి గురి చేస్తుంది. అలాగే సిమెంటు కూడా ఓపీసి – 53 గ్రేడ్ ఒరిజినల్ సిమెంటు వాడాల్సి ఉండగా ఈ సిమెంటు వాడకుండా కేటీపీఎస్ దుబ్బ కలిసిన నాట్ ఫర్ సేల్ సిమెంటును వాడుతున్నారు. ఈ సిమెంటును వాడటం వల్ల రోడ్డు వేసిన కొద్ది కాలానికే రోడ్లు పగిలిపోయే ప్రమాదం ఉంది.

### అనుంగులకే కాంట్రాక్టులు..

ఖమ్మం రూరల్ మండలంలోని సీసీ రోడ్ల నిర్మాణంపై 'హస్త'వాసి కనిపిస్తోంది. రాజకీయ ప్రాబల్యం, పెద్దల అండదండలు కలిగిన గుత్తేదారులకే ఈ రోడ్ల నిర్మాణ కాంట్రాక్టు పనులు దక్కడం గమనార్హం. దీంతో పంచాయతీ రాజ్ ఉన్నతాధికారులు సైతం పర్యవేక్షణ చేయలేని పరిస్థితి కనిపిస్తోంది. క్షేత్ర స్థాయిలో ఉండి రోడ్ల నిర్మాణాన్ని పర్యవేక్షించాల్సిన ఏఈ, వర్క్ ఇన్స్పెక్టర్లు ఎక్కడా కనిపించడం లేదు. దీంతో కాంట్రాక్టర్లదే ఇష్టారాజ్యంగా మారింది. డీఈ వంటి ఉన్నత స్థాయిలో ఉన్న అధికారులు ఇలా వేసిన రోడ్లకు అప్రూవల్ ఇవ్వడం విస్మయం కలిగిస్తోంది. కనీసం 'ఏం బుక్కు కూడా చూడకుండా అప్రూవల్ ఇచ్చేస్తున్న తీరుతో రోడ్ల మన్నికపై నీలినీడలు అలుముకుంటున్నాయి. వెంటనే క్వాలిటీ సెల్ అధికారులు ఈ రోడ్ల నిర్మాణ తీరుపై పరిశీలన జరిపి తగిన చర్యలకు ఉపక్రమించాల్సిన అవసరం ఉంది.

# పేరు గొప్ప ఊరు దిబ్బ

మొదటి పేజీ తరువాయి



అలాంటిది సత్తుపల్లి జే అర్ ఓ సి కాంటీన్‌లో అల్పాహారం భోజనం లో ఇసుక ,పురుగులు కనిపిస్తున్నా పట్టించుకోకుండా కార్మికుల ఆరోగ్యం తో చెలగాటం ఆడుతున్నారు. .ఈ విషయం లో ఎవరు బాధ్యత వహిస్తారు. గెలిచిన ఏఐటియుసి , గత సంవత్సరం అక్టోబర్ లో కొత్తగూడెం లో జరిగిన డైరెక్టర్ స్ట్రక్చర్ మీటింగ్ లో ప్రైవేట్ గా నడిపిస్తున్న క్యాంటీన్ లను కంపెనీ నడిపించే విధంగా నాణ్యత తో అలాగే కాంట్రాక్టు కార్మికులకు కూడా కాంటీన్ సదుపాయం కల్పించే విధంగా డైరెక్టర్ స్ట్రక్చర్ మీటింగ్ లో అంగీకారం జరిగింది అని వాల్ పోస్టర్ లు వేసుకొని కంపెనీ నిర్వహిస్తున్న క్యాంటీన్ ని ఈ సంవత్సరం ఫిబ్రవరి ఫస్ట్ నుంచి ఇదే ఏఐటీయూసీ ఐ ఎన్ టి యు సి సంఘాలు సత్తుపల్లి క్యాంటీన్ ను దగ్గరుండి ప్రైవేట్ వారికి అప్పగించారు .. ఇంత జరుగుతున్నా కూడా గెలిచిన సంఘాలు ఏఐటీయూసీ ఐ ఎన్ టి యు సి వ్యతిరేకించకుండా దానికి వంతపాడుతూ చోద్యం చూస్తున్నారు . మంగళవారం నాడు రోజు తినే విధంగానే కార్మికులు క్యాంటీన్లో ప్లేట్స్ పట్టుకొని బయటికి వచ్చి తినే అల్పాహారం లో ఇడ్లీ లో ఇసుక వచ్చాయని వాపోయారు .ఇదేం కొత్త కాదు ఇంతకు ముందు కూడా ఇలాగే కార్మికులు తినే భోజనం లో బొద్దింక వచ్చింది .అలాగే వాడిన నూనె లనే మళ్ళీ మళ్ళీ వాడుతున్నారు అని ఇక్కడ విశేషం ఏంటంటే క్యాంటీన్లో గాని హోటల్స్ లో కానీ డొమెస్టిక్ సిలిండర్ వాడాలి కాని ఈ క్యాంటీన్లో మాత్రం ఇంట్లో వాడే మాములు గ్యాస్ సిలెండర్స్ నే వాడుతున్నారు..ఇలాంటివి తరుచు జరిగినా కూడా చోద్యం చూస్తూ సంఘాలు నిమ్మకు నీరెత్తకుండా ఉన్నట్టు ఉంటే కార్మికుల ఆరోగ్యం తొందరలో క్షీణిస్తోంది అని కార్మికులు తమ వాదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఇప్పటికైనా కళ్ళు తెరిచి ఎలాంటి అవాంఛనీయ సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని హెచ్‌ఎంఎస్ డిమాండ్ చేస్తుంది అని తెలియజేశారు. గెలిచిన సంఘాలు ఈ ఘటన పైన నైతిక బాధ్యత వహించాలి అని హెచ్‌ఎంఎస్ యూనియన్ మీకు తెలుపుతుంది ఇలాంటి సమస్యలు పునరావృతం ఊరుకోమని కార్మికుల ఆరోగ్యం తో చెలగాటం ఆడితే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుంది అని హెచ్‌ఎంఎస్ యూనియన్ ఈ సంఘటన ను తీవ్రంగా ఖండిస్తుంది అని తెలియజేశారు.

# అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) :** ఇల్లందు మండలంలోని పలు గ్రామాలలో అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అఖిలభారత ఐక్య రైతు సంఘం డిమాండ్ చేసింది. అకాల వర్షం మూలాన ఇల్లందు మండలంలో మర్రిగూడెం,పోలారం, కొమరారం, పోచారం, బోయతండా, మాణిక్యారం,ముత్తారపుకట్ట మసివాగు, ఇతర ప్రాంతాలలో అకాల వర్షం పెనుగాలులతో వరి మొక్కజొన్న పంటలు నేలమట్టమయ్యాయని ఆరుగాలం కష్టపడి కంటికి రెప్పలా కాపాడుకొని నోటి కందిన ముద్ద నేలమట్టం కావడంతో ఇల్లందు మండల పరిధిలో గల రైతులు బోరున విలపిస్తున్నారని,అకాల వర్షంతో నష్టపోయిన పంటలను సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా )అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో నష్టపోయిన పంట చేనులను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా)రాష్ట్ర నాయకులు నాయని రాజు అఖిలభారత ఐక్య రైతు సంఘం డివిజన్ కార్యదర్శి రామ్ కోటయ్య అఖిలభారత ఐక్య రైతు సంఘం మండల కార్యదర్శి,జూకంటి గాంధీ,సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కొమరారం ప్రాంతీయ కమిటీ కార్యదర్శి బుర్ర రాఘవులు మాట్లాడుతూ ఈ అకాల వర్షంతో నష్టపోయిన అన్ని రకాల పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని, కల్లం మీద తడిసిన గింజలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, మొక్కజొన్న పంట ఎకరాకు రూ 25 వేలు,వరి పంటకు ఎకరాకు రూ 35 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మండల నాయకులు అజ్మీర బిచ్చ, వాంకుడోత్ శంకర్,కోరం ముత్తక్క,ఇస్లావత్ కోటేష్, బుర్ర లక్ష్మయ్య, పి వై ఎల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ దేవా, ప్రాంతీయ కమిటీ నాయకులు కుంజసమ్మన్న, భూక్య పాషా, తనకం సత్యం,కాంపాటి యలంధర్, కాంపాటి జగ్గులు, అజ్మీర ఈరు,ధరావత్ పాప,కుంజ కృష్ణ, ధరావత్ హరిలాల్, తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల కాలనీలో అన్నదానం ప్రారంభించిన కొత్వాల



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) -** శ్రీరామనవమి అనంతరం శ్రీరామ పట్టాభిషేకం సందర్భంగా పాల్వంచ పట్టణ పరిధిలోని వికలాంగుల కాలనీలోని అభయాంజనేయస్వామి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి సుమారు 2000 మంది భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ప్రారంభించారు. కాలనీకి చెందిన భక్తులు, మహిళలతో పాటు కాంగ్రెస్, సిపిఐ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ శ్రీరామనవమి అనంతరం జరిగే మహా పట్టాభిషేకం రోజు భక్తులకు అన్నసంతర్పణ చేయడం ఆనవాయితీ అన్నారు. అభయాంజనేయస్వామి దేవాలయం కమిటీ ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ముత్యాల విశ్వనాథం, నిర్వాహకులు బండి వెంకటేశ్వర్లు, బాదావత్ జవహర్ లాల్, జనార్ధన రెడ్డి, నూనావత్ వాసు, ఆదినారాయణ, తమ్మిశెట్టి ఏడుకొండలు, నారాయణ, కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, పులి సత్యనారాయణ,బండి అంబేద్కర్, సిపిఐ నాయకులు ఉప్పుశెట్టి రాహుల్, బండి నాగేస్వరరావు, గిరి, తదితరులుపాల్గొన్నారు.

# సార్వత్రిక విద్యాపీఠం పదవ తరగతి, ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి





ఆడిషనల్ కలెక్టర్ డి.వేణుగోపాల్

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్) -** ఈ నెల 20వ తేది నుండి జరిగే సార్వత్రిక విద్యపీఠం, తెలంగాణా వారి ఆధ్వర్యం జరిగే పది, ఇంటర్ పరీక్షలకు పకడ్బందిగా ఏర్పాట్లు చేయాలని అడిషనల్ కలెక్టర్ డి.వేణుగోపాల్ తెలిపారు. మంగళవారం తన ఛాంబర్లో వివిధ అధికారులతో సమావేశం నిర్వహించారు. పదవ తరగతి త 720 మంది విద్యార్థులకు 3 పరీక్షా కేంద్రాలు, ఇంటర్ 826 మంది విద్యార్ధులకు గాను 4 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసారని, ప్రతీ సెంటర్ లో త్రాగునీరు, టాయిలెట్స్ విద్యుత్, ఫస్ట్ ఎయిడ్ ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, పోలీసు భద్రత, ఏర్పాట్ల చేయాలన్నారు. పరిక్ష జరిగే రోజులలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, చుట్టూ ప్రక్కల జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలన్నారు. అభ్యర్థులు పరీక్ష ముందు రోజే తమ సెంటర్ ను గుర్తించాలిని, పరీక్ష జరిగే రోజు 1గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. పరీక్ష కేంద్రంలో మొబైల్ ఫోన్స్, ఎటు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతి లేదన్నారు. ఈ సమావేశంతో జిల్లా విద్యాశాఖధికారి ఎం. వెంకటేశ్వరా చారి, పోలీస్, హెల్త్, పోస్టురల్, విద్యుత్, ఆర్టీసీ, జిల్లా పంచాయతీ కార్యాలయం, మున్సిపల్ శాఖల నుండి అధికారులు హాజరయ్యారు.

# సిపిఎం ఆధ్వర్యంలో సమస్యల అధ్యయన యాత్ర



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలు ఏ మేరకు చేరుతున్నాయో అధ్యయనం చేస్తూ స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుకుంటూ సిపిఎం ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో సుభాష్ నగర్ గ్రామపంచాయతీ బుడిగ జంగాల కాలనీ లో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని, అధ్యయనయాత్రను చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం ఇల్లందు మండల కార్యదర్శి వర్గ సభ్యులు తాళ్లూరి కృష్ణ మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అనేక వాగ్దానాలు చేసి ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నార గడిచిందని ప్రజలకు ఇచ్చిన హామీలు అమలులో మాత్రం చిత్తశుద్ధి లోపించిందన్నారు. గ్రామపంచాయతిలో ఎన్నికలు జరగక పోవడం వలన స్పెషల్ అధికారుల పాలనలో ఎక్కడి సమస్యలు అక్కడే స్థానికంగా తిష్ట వేసుకొని కూర్చున్నాయన్నారు. ఆరు గ్యారంటీలో ఇందిరమ్మ ఇళ్ళు అర్హులకు రాకుండా పోయాయాని,కొత్తగా రేషన్ కార్డులు ఇచ్చిన దాకలాలు లేవన్నారు. ఆరు గ్యారంటీలో ఒక ఉచిత బస్సు తప్ప మిగతావాన్ని పూర్తి స్థాయి లో అమలులో లేవన్నారు. ఈ ఇంటింటి సర్వే లో వచ్చిన సమస్యలపై భవిష్యత్తులో ప్రజా సమీకరణ తో ఆందోళలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో మండల కార్యదర్శి వర్గ సభ్యులు మన్నెం మోహన్ రావు,సిపిఎం శాఖ కార్యదర్శి మాదారపు వెంకటేశ్వర్లు, నాయకులు వజ్జ సురేష్, సుబ్బారావు, శ్రీశైలం, రమేష్, కళ్యాణ్, గోపి, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ చెక్కులు పేదలకు వరం





### ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు విస్తృతంగా ప్రచారం చేయాలి

### సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎంఎల్ఏ కోరం కనకయ్య

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** కడుపేదరికంతో ఉంటూ కనీసం వైద్యం చేయించుకోలేని పరిస్థితుల్లో ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ చెక్కులు పేదలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన సీఎం రిలీఫ్ ఫండ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం. అనేక పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదని అన్నారు. సన్న బియ్యం,రూ. 500లకు గ్యాస్ బండ, 250 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తదితర పథకాలను సమకూర్చుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇది ప్రజా ప్రభుత్వమని, సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నదని పేదలకు సన్న బియ్యం ఇవ్వాలన్న ఆలోచన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రావడం హర్షనీయమని అన్నారు. అనంతరం ఇల్లందు పట్టణ పరిధిలోని 34 మంది లబ్ధిదారులకు అదేవిధంగా మండల పరిధిలోని 73 మంది లబ్ధిదారులకు రూ. 34.25 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డానియల్ అధ్యక్షత వహించగా, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ అనసూర్య, ఐఎన్టియుసి ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు జి. వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుదర్శన్ కోరి, మడుగు సాంబమూర్తి, సూర్యం, మహిళ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు గాలిపెల్లి స్వరూప, నాయకురాలు కమలమ్మ, సెంచమ్మ, వరలక్ష్మి, సన్నాయిల సరస్వతి, చెట్టి సునీత తదితరులు పాల్గొన్నారు.

# నేడు రుద్రంపూరుకు ఎమ్మెల్యే కూనంనేని

### శేషగిరిరావు, బందెల నర్సయ్య విగ్రహాలను ఆవిష్కరించనున్న ఎమ్మెల్యే





**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధి లోని రుద్రంపూరులో నూతనంగా ఏర్పాటు చేసిన సిపిఐ మాజీ నేతల విగ్రహాలను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు నేడు ఆవిష్కరించనున్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపకులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు దేవూరి శేషగిరి రావు విగ్రహాన్ని దశాబ్దాల క్రితం రుద్రంపూర్ ఏరియాలో ఆవిష్కరించాకోగా దాని స్థానంలో నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఏఐటీయూసీ మాజీ నాయకులు రుద్రంపూర్ ప్రాంతానికి చెందిన బందెల నర్సయ్య గత ఏడాది అనారోగ్యంతో మృతి చెందారు. అయన విగ్రహాన్ని రుద్రంపూర్ లో ఏర్పాటు చేశారు. దేవూరి శేషగిరిరావు విగ్రహాన్ని పునప్రతిష్ఠ, బందెల నర్సయ్య విగ్రహాన్ని కూనంనేని ఆవిష్కరించనున్నారు. కూనంనేనితోపాటు సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్యతోపాటు సిపిఐ, ఏఐటీయూసీ, సిహెచ్‌పిఎస్ రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పార్టీ, ప్రజా సంఘాల శ్రేణులను కోరారు.

# చాతకొండ ఆరో బెటాలియన్‌కు రూ. 20 లక్షలు మంజూరు

### ఎంపీ వద్దిరాజు నిధుల నుంచి కేటాయింపు



**లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో లక్ష్మీదేవిపల్లి మండలంలోని చాతకొండలో గల 6వ బెటాలియన్‌లో పలు అభివృద్ధి పనుల కోసం రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తన ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి రూ. 20 లక్షలు మంజూరు చేశారు. ఈ మేరకు నిధులు కేటాయింపు లేఖను సంబంధిత అధికారులకు అందజేశారు. బెటాలియన్ కమాండెంట్ డి. శివప్రసాద్ రెడ్డి, ఆర్.ఐ జీవి రామారావులు ఖమ్మంలో ఎంపీ రవిచంద్ర ను కలిసి కొత్తగా ఏర్పడిన బెటాలియన్ కు నిధులు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఎంపీ ల్యాడ్స్ నిధులు మంజూరు చేస్తే బెటాలియన్ లో సెల్యూటింగ్ డయాస్, గ్యాలరీ నిర్మాణ పనులు చేపడతామని అన్నారు , ఇవి స్థానికంగా ఉన్న విద్యార్థులకు , ఉద్యోగులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది అని తెలియజేశారు , బెటాలియన్ అధికారుల విజ్ఞప్తి మేరకు వద్దిరాజు తన ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి రూ. 20 లక్షలు మంజూరు చేస్తూ అందుకు సంబంధించిన లేఖను కూడా బెటాలియన్ కమాండెంట్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర కు బెటాలియన్ కమాండెంట్ శివప్రసాద్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# దమ్మపేట విద్యుత్ అధికారుల పనితీరు భేష్






### గాలి దుమారాన్ని సైతం లెక్కచేయని అధికారులు...

### ప్రజలకు వెలుగునివ్వడం కోసం చీకట్లో అధికారులు.....

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)–** ఇటీవల కురిసిన అకాల వర్షం, గాలి దుమారానికి విద్యుత్ స్తంభాలు విరిగిపడటంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయి పట్టణ ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విద్యుత్ అధికారులు స్పందించి రంగంలోకి దిగి మరమ్మతులు చేపట్టినప్పటికీ ఈ దమ్మపేట పట్టణ పరిసర ప్రాంతాలలోని పామాయిల్ తోటలలో వేగంగా వీచిన గాలి ధుమారానికి విద్యుత్ స్తంభాలు అధిక సంఖ్యలో విరిగి నేలకు ఒరిగాయి. సమాచారం అందుకున్న అశ్వరావుపేట సబ్ డివిజన్ అసిస్టెంట్ డివిజనల్ ఆఫీసర్ వెంకటరత్నం, దమ్మపేట ఏఈ సాయికిరణ్, సబ్ ఇంజనీర్ వెంకట్, దమ్మపేట లైన్ మెన్ ఎం శ్రీనివాసరావు, లు విద్యుత్ సరఫరా ఆగిపోవడానికి ప్రధాన సమస్య అయినటువంటి విద్యుత్ స్తంభాలు విరిగిపడటం అని గుర్తించి సుమారు రాత్రి రెండు గంటల వరకు గాలి వానలలో విరిగిపడిన స్తంభాలను సరి చేసుకుంటూ విద్యుత్ సరఫరా లో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా కరెంటు సరఫరాను అందించాలనే ప్రధాన లక్ష్యంతో రాత్రి రెండు గంటల సమయం వరకు విద్యుత్ అధికారులు చేసిన సేవలకు మండల ప్రజలు ఫిదా అయ్యారు. ఈ దిశలోనే రాత్రి సమయంలో వీచిన ఈదురుగాలులకు చెట్లు కొమ్ములు విరిగి పడడంతో మండల పరిధిలోని సుమారు 45 విద్యుత్ స్తంభాలు విరిగిపడిపోయి రెండు ట్రాన్స్ ఫార్మర్స్ పూర్తిగా ధ్వంసం అయ్యాయని అశ్వరావుపేట ఏడి వెంకటరత్నం తెలిపారు. విద్యుత్ స్తంభాలు విరిగిపడిపోయి కరెంట్ సరఫరా స్తంభించి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సమాచారం అందగానే తనతోపాటు సిబ్బంది హుటాహుటిన స్పందించి రాత్రి రెండు గంటలలోపే విద్యుత్ సరఫరా ప్రజలకు అందించడం జరిగిందని ఆయన తెలిపారు. అకాల వర్షం గాలి దుమారానికి విరిగిపడిన విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ విలువ సుమారు రూ 4 నుంచి 5 లక్షల వరకు ఉంటుందని ఆయన అన్నారు. వర్షం కురుస్తున్న సమయంలో విద్యుత్ వినియోగదారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్తంభాలు విరిగిపడినా, విద్యుత్ వైర్లు తెగివున్నా వాటికి దూరంగా ఉండి వెంటనే సంబంధిత విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. వినియోగదారులు కూడా విద్యుత్ అధికారులకు సహకరించాలని తెలిపారు.

## ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)–** ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా మంగళవారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపరింటెంట్ దార ప్రసాద్, ఎలక్షన్ సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నా భూమిని కబ్జా చేయాలని చుస్తున్నారు

### శ్రీనివాస్, పట్టాభి నుంచి నాకు ప్రాణహాని ఉంది

### విలేకరుల సమావేశంలో సింగల్ల పద్మలత భర్త నరసింహారావు ఆవేదన



**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని బంగారు చిలక రెవిన్యూ గ్రామ పరిధిలో బరపటి నారాయణరావు,నాగమణి దంపతుల కుమార్తె సింగల్ల పద్మలతకు వారసత్వం ద్వారా వచ్చిన 9 ఎకరాల 28 కుంటల భూమిలో బంగారుచిలక గ్రామానికి చెందిన శ్రీనివాస్, పట్టాభి లు ప్రధాన రహదారిపై ఉన్న 10 కుంటల భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని సింగల్ల నరసింహారావు తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశంలో నరసింహారావు మాట్లాడుతూ బంగారు చిలక గ్రామానికి వెళ్లినప్పుడల్లా బరపటి శ్రీనివాస్,పట్టాభి బూతులు తిడుతూ చంపేస్తానని బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు.శ్రీనివాస్ వద్ద ఎలాంటి పత్రాలు లేకుండా భూమి తనదే అంటూ దౌర్జన్యం చేస్తున్నాడని ఇదే విషయంపై గతంలో ఎమ్మార్వో కార్యాలయంలో మాట్లాడుతుండగానే ప్రభుత్వ కార్యాలయంలోనే బరపటి శ్రీనివాస్ దాడి చేశాడని, ఈ విషయంపై కొత్తగూడెం డిఎస్పి కి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. డి.ఎస్.పి పిలిచి కౌన్సిలింగ్ ఇవ్వడంతో తన జోలికి భూమి జోలికి రాకుండా ఉన్నాడని మళ్ళీ కొన్ని రోజుల నుంచి చంపేస్తానని బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయంపై జిల్లా ఎస్పీ, కలెక్టర్,స్పందించి విచారణ చేసి తనకు న్యాయం చేయాలని విలేకరుల సమావేశంలో కోరుకున్నాడు.

# మహిళలకు ఆహార భద్రతపై శిక్షణ నిర్వహించాలి

### ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

### ప్రజల ఆరోగ్యం కాపాడటానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

### జిల్లాస్థాయి సలహా కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్న్యూస్)–** జిల్లా లోని ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఆహార భద్రత, ఆరోగ్యకరమైన ఆహారాలపై జిల్లా స్థాయి సలహా కమిటీ (డిఎల్ఏసి) కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ. జిల్లాలోని ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లకు నాణ్యమైన ఆహారం ప్రజలకు అందించడానికి అవసరమైన అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. హోటళ్లు, రెస్టారెంట్లు, వీధి వ్యాపారులు వాడిన నూనెను బయో డీజిల్ సంస్థలకు అమ్మకం చేపట్టే విధంగా జిల్లా ఇండస్ట్రీ అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల శ్రేయస్సు కోసం వ్యాపారస్తులు ఆహార భద్రత ప్రమాణాలను పాటించాలని కలెక్టర్ తెలిపారు. మార్కెట్లో నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం లభ్యత కొరకు నిరంతరం తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. అనారోగ్యకరమైన, గడువు ముగిసిన ఆహార ఉత్పత్తులను, ముఖ్యంగా పిల్లలను లక్ష్యంగా చేసుకుని వాటి అమ్మకాలను పర్యవేక్షించడం, వాటిని నివారించడానికి నిరంతర సోదాలు చేపట్టాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో మార్కెట్లలో బేకరీ వస్తువులు, పాలు, వంటనూనె, చికెన్, మాంసం నిల్వలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, చాట్ బండి, పౌల్ట్రీ, ఇతర రోజువారీ వినియోగ వస్తువులు నాణ్యతను పర్యవేక్షిస్తూ, నాణ్యమైన వాటిని విక్రయించేలా వ్యాపారస్తులకు శిక్షణ తరగతులు అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలన్నారు. వైద్యశాఖ అధికారులు జిల్లాలో ఫుడ్ పాయిజన్ కేసులు ఎన్ని నమోదవుతున్నాయి, అవి కలుషిత నీటి వలన, సరిగా ఉడికించకపోవడం వలన లేదా పాడైపోయిన ఆహార పదార్థాలు ఉపయోగించటం వలన జరిగినదో నిర్ధారించాలన్నారు. ఫాస్టాక్ కి సంబంధించి, ఆహార భద్రత,ధ్రువీకరణ వ్యవస్థ కింద ఆహార వ్యాపారాలకు క్రమబద్ధమైన శిక్షణ నిర్వహించాలన్నారు. ఆహారం వ్యాపారాలలో వచ్చిన వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించాలన్నారు. మహిళా సమాఖ్య సభ్యులకు ఆహార భద్రతపై శిక్షణ తరగతులు నిర్వహించడం ద్వారా తనిఖీలు నిర్వహించాలన్నారు. జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు వసతి గృహాల్లో వైద్యశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆహార పదార్థాల నిల్వ చేయు ప్రదేశాలు, వంటగది తనిఖీ చేసి ఏమైనా సమస్యలుంటే నివేదికలు అందించాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలల్లో ఆహారం నిల్వలు చేయుచోట ఎలుకలు పురుగులు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని ఆయన ఆదేశించారు. 100 మంది కంటే ఎక్కువ విద్యార్థులు ఉన్న పాఠశాల పై ప్రత్యేక దృష్టి సారించాలని రానున్న పది రోజుల్లో జిల్లాలోని అన్ని పాఠశాలలు వసతి గృహాల్లో పర్యటించి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆయన అన్నారు. ఆహార పదార్థాలు నిల్వ చేయడానికి గాను అవసరమైన సోలార్ డ్రైవర్లు ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేయాలని, దాని ద్వారా ఆహారం వృధా కాకుండా ఉండాలని దానికి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో అవసరానికి సరిపడ వరి సాగు జరిగేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. పౌరసరఫరాల అధికారులు జిల్లాలోని దుకాణాలలో పరిశుభ్రత పాటించాలన్నారు. వేసవిలో ఐస్ వినియోగం అధికంగా ఉంటుందని, ఆ ఐస్ ఎక్కడి నుంచి వస్తుంది, ఐస్ తయారీకి ఉపయోగించే నీరు వారు పాటిస్తున్న నాణ్యత ప్రమాణాలను తనిఖీ చేయాలన్నారు. ఏప్రిల్ మరియు మే నెలలో ఆహార వ్యాపారులను కేటగిరి వారీగా ప్రజల ఆరోగ్యానికి మేలు చేసే ఆహార పదార్థాల వినియోగం, ఆహార పదార్థాల తయారీలో పాటించాల్సిన నాణ్యత ప్రమాణాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మంచిగా నాణ్యత ప్రమాణాలు పాటించే వ్యాపారస్తులకు ధ్రువీకరణ పత్రాలు అందించాలని, నాణ్యత ప్రమాణాలు పాటించని వారికి జరిమానా, వ్యాపారాలను సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, వ్యవసాయశాఖ అధికారి బాబురావు, పౌరసరఫరాల శాఖ అధికారి రుక్మిణి, పరిశ్రమల శాఖ అధికారి పృథ్వీ, కన్స్యూమర్ ఆర్గనైజేషన్ మెంబర్లు శ్యాం కుమార్, సంపత్ కుమార్, ఆహార వ్యాపారస్తులు కృష్ణారెడ్డి, నాగేశ్వరరావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి







**గుండాల, సూర్య (మేజర్న్యూస్)–** మండలంలో సోమవారం రాత్రి కురిసిన అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ (ఎం–ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు, గుండాల మాజీ ఎంపీపీ ముక్తిసత్యం, గుండాల మాజీ సర్పంచ్ కొమరం సీతారాములు డిమాండ్ చేశారు. మంగళవారం వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ ఇమ్మానియేల్ కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో సోమవారం రాత్రి గాలి, దుమ్ముతోకురిసిన భారీ వర్షానికి మండలంలో పంటలు, ఇండ్లు, కరెంటు స్తంభాలు కూలిపోయాయని ప్రభుత్వం స్పందించి సంబంధిత అధికారులతో సర్వేలు చేపించి నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని కోరారు. మొక్కజొన్న పంట నష్టపోయిన రైతుకు ఎకరాకు 50 వేలు, మిర్చి ఎకరాకు రూ 1లక్ష , వరి పంటకు రూ 50వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల పరిధిలోని కొడవటంచ గ్రామంలో అకాల వర్షం కు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నాయకులు యా సారపు వెంకన్న, పర్శక రవి, మానాల ఉపేందర్, బానోతులాలు, వాగబోయిన సుందర్రావు, వాగబోయిన బుచ్చయ్య, ఎట్టి సుధాకర్, ఇసం రమేష్, ఇసం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# యర్రా శ్రీకాంత్ కు నివాళులర్పించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి





ఖమ్మం (సూర్య బ్యూరో):
ఖమ్మం: సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ హఠాన్మరణం చెందగా.. శ్రీనివాస్ నగర్ లో గల వారి నివాసానికి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మంగళవారం వెళ్లి.. శ్రీకాంత్ మృతదేహంపై పూలమాల ఉంచి నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా.. ఆ మార్క్సిస్టు నాయకుడి కుటుంబ సభ్యులను పరామర్శించి.. ఓదార్చారు. కార్మిక, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన గొప్ప నాయకుడిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో..: సీపీఎం నాయకులు వై.లెనిన్, నవీన్ రెడ్డి, జబ్బార్, కాంగ్రెస్ నాయకులు.. ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్, మిక్కిలినేని నరేందర్, కొప్పుల చంద్రశేఖర్, కానుగల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్ర శ్రీకాంత్‌కు నివాళులు అర్పించిన భద్రాద్రి కొత్తగూడెం సిపిఐఎం బృందం.....!



ఖమ్మం సూర్య టౌన్ న్యూస్
మధురైలో జరుగుతున్న అఖిల భారత మహాసభలో ప్రతినిధిగా పాల్గొంటూ గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందిన సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్ మృత దేహాన్ని భద్రాద్రి కొత్తగూడెం సిపిఐ ఎం బృందం సందర్శించి నివాళు లర్పించారు. మంగళవారం ఖమ్మం ఆ పార్టీ కార్యాలయంలో ఉన్న సిపిఐ పార్థివదేహంపై సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువజన కార్మిక రంగాలలో సుదీర్ఘ కాలం పని చేసిన ఎర్ర శ్రీకాంత్ పార్టీ పట్టణ స్థాయి నుండి రాష్ట్ర కమిటీ స్థాయి వరకు ఎదిగారని అన్నారు. ఉపక కార్మిక నేతగా కార్మిక సమస్యలపై పనిచేస్తూనే పట్టణ మధ్యతరగతి ప్రజల సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటాలు ఎర్ర శ్రీకాంత్ నిర్వహించారని గుర్తు చేశారు. ఉమ్మడి కమ్మ జిల్లాలో జరిగిన అనేక ప్రజా పోరాటాలకు నాయకత్వం వహించిన ఎర్ర శ్రీకాంత్, మధురైలో జరుగుతున్న అఖిలభారత మహాసభలలో ప్రతినిధిగా పాల్గొంటూ అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందటం దురదృష్టకరమని అన్నారు. అఖిల భారత మహాసభ సైతం ఎర్ర శ్రీకాంత్ మృతికి సంతాపం తెలియజేసిందని మహాసభలో తీసుకున్న నిర్ణయాలను ముందుకు తీసుకెళ్తూ మతోన్మాద బిజెపి పై రాజీలేని పోరాటాలు నిర్వహించడమే ఎర్ర శ్రీకాంత్ కి మనం ఇచ్చే నిజమైన నివాళి అని వారు స్పష్టం చేశారు నివాళులు అర్పించిన వారిలో సిఐటీయూ రాష్ట్ర నాయకులు బోల్లి వెంకటరాజు ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి

బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):



ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ప్రచారం చేయాలని పీసీసీ జనరల్ సెక్రటరీ శ్రవణ్ కుమార్ రెడ్డి కోరారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమ అమలులో భాగంగా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్లలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని ఆరోపించారు. కమిషన్ల కొరకు ప్రాజెక్టులు కట్టి సంపద లూటీ చేశారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలోనే రైతులకు ఉచిత విద్యుత్, రుణమాఫీ,ఉచిత బస్ ఎస్సీ వర్గీకరణ బిల్లులను చేసిందని, ఈ అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పీసీసీ సభ్యులు, పైడిపల్లి కిషోర్ కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, చేబ్రోలు వెంకటేశ్వర్లు, పిల్లలమర్రి నాగేశ్వరావు, ఎస్కే గఫూర్, అంతోటి వెంకటేశ్వర్లు, యార్లగడ్డ శ్రీను, మరీదు శ్రీను, భాగం నాగేశ్వరరావు, నరసయ్య శాస్త్రి, వట్టి కొండ రామకృష్ణ తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డా. ఆయేషా సుల్తానాకు ఎఫ్ఆర్ఆర్ సి అవార్డు ప్రధానం




ఖమ్మం (సూర్య బ్యూరో):
ప్రముఖ కవయిత్రి , రచయిత్రి , సామాజిక సేవకురాలు డాక్టర్ ఆయేషా సుల్తానా , ఇటీవల హైదరాబాదులో జరిగిన ఒక కార్యక్రమంలో ఎఫ్ ఆర్ ఆర్ సి ( ఫెడరల్ రీసెర్చ్ అండ్ రికగ్నిషన్ కౌన్సిల్ ) అందించే గ్లోబల్ ఎక్సలెన్స్ అవార్డును అందుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా సామాజిక సేవ ,విద్య ,పరిశోధన, సామాజిక రంగాలలో విశేష సేవ ,కృషి జరుపుతున్న నిస్వార్థుల కు ప్రతి ఏటా ఎఫ్ ఆర్ ఆర్ సి గుర్తించి , అవార్డులను ప్రధానం చేస్తుంది. ఈ సంవత్సరం ( 2025 ) ఫిబ్రవరి 5 వ తేదీన హైదరాబాదులోనీ గచ్చిబౌలి లో గల మెరిడినియం లో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ ఆయేషా సుల్తానా కు ఈ అవార్డును మాజీ మంత్రి , ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు చేతుల మీదుగా ప్రధానం చేశారు. డాక్టర్ ఆయేషా సుల్తానా ను మైనార్టీల కోసం అంకితభావంతో సేవలందిస్తున్న సామాజిక కార్యకర్త విభాగంలో ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. ఈ వి భాగంలో సుమారు 2000 నామినేషన్లకు గాను అవార్డుల కోసం 87 మందిని ఎంపిక చేశారు. అందులో ఒకరైన డాక్టర్ ఆయేషా సుల్తానా ఆయత్ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలి హోదాలో అణగారి న వర్గాల కు విద్య , వారి సామాజిక అభివృద్ధి తో పాటు ఇతర అంశాలలో సేవలందిస్తున్నారు. డాక్టర్ ఆయేషా సుల్తానాకు ఎఫ్ఆర్ఆర్ సి అవార్డు ప్రధానం పట్ల పలువురు అభినందనలు ప్రకటించారు. కా గా ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఫారుక్ తో పాటు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# ఆర్గానిక్ పాల దుకాణంలో గమ్ మాదిరిగా పాలు

## -కొనుగోలుదారుల ఆందోళన ,-ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు




ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:
ఖమ్మం నగరంలోని పోలీస్ ఏసిపి కార్యాలయం ప్రాంతంలో ఆర్గానిక్ పాలు, తేనె దుకాణం లో ఫుడ్ సేఫ్టీ అధికారులు మంగళవారం తనిఖీలు చేశారు. పాలు గడ్డ కట్టడం, గమ్ లాగా ఉండడంతో కొద్దిరోజులుగా దుకాణదారులకు పాలు కొనుగోలు చేసిన వారు ఫిర్యాదు చేస్తున్నారు. అయినా వారు స్పందించక పోవడం, వినియోగదారులపై దురుసుగా ప్రవర్తించడంతో వారు ప్రభుత్వ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కిరణ్ కుమార్ సిబ్బంది తో కలిసి దుకాణం లో సోదాలు చేశారు. పరీక్షల కోసం పాలు సీజ్ చేశారు. నివేదిక అనంతరం చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డిని కలిసిన బంజారా నాయకులు



ఖమ్మం (సూర్య బ్యూరో):
జిల్లా కేంద్రం ఖమ్మంలో ఉన్న బంజారా భవన్ లో హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డిని వారి క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆలిండియా బంజారా సేవా సంఘం(ఏఐబీ ఎస్ ఎస్) ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో.. ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ధరావత్ రామ్మూర్తి నాయక్, రాష్ట్ర నాయకులు జర్పుల భీముడు నాయక్, బానోత్ చంద్రం నాయక్, బానోత్ తారాబాయ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర అశోక్ నాయక్, ధరవత్ బాబు నాయక్, పాలేరు అధ్యక్షులు తేజావత్ పంతులు నాయక్, బానోత్ పాప నాయక్, గుగులోత్ శ్యామ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

## - ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....
పెనుబల్లి మండలం పాత కుప్పెనకుంట్ల గ్రామంలో కుప్పెనకుంట్ల వరి కొనుగోలు కేంద్రం ను సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు బట్టి, తుమ్మల, పొంగులేటి లకు కి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో తాసిల్దార్ గంట ప్రతాప్,ఎంపీడీఓ, అన్నపూర్ణ, ఏవో ప్రసాద్ రాజు, ఎస్సై కే వెంకటేష్, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ, వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరావు, చీకటి రామారావు, పసుమర్తి విశ్వనాథ్, గూడూరు మాధవరెడ్డి, బుక్క కృష్ణవేణి, వంకాయలపాటి పవన్ కుమార్, మేకతొట్టి కాంతయ్య, శీలం వెంకటేశ్వర్ రెడ్డి, ఈడ కమలాకర్, సత్తుపల్లి నియోజకవర్గం పెనుబల్లి మండలం, కుప్పెనకుంట్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఒలంపియాడ్ ఐఐటి లో గెలుపొందిన విద్యార్థిని , విద్యార్థులకు సీడ్ మెమెంట్ లను అందించిన కార్పొరేటర్ తోట రామారావు గోవిందమ్మ





ఖమ్మం ఎడ్యుకేషన్ న్యూస్
ఖమ్మం గాంధీచౌక్ భక్త పోతన వీధి లో ఉన్న వండర్ కిడ్స్ హై స్కూల్ నందు ఇటీవలే జరిగిన సైన్స్ ఎక్స్పో ఒలంపియాడ్ ఐఐటి లో గెలుపొందిన విద్యార్థిని , విద్యార్థులకు సీడ్ మెమెంట్ లను కరస్పాండెంట్ కె శ్రీధర్ రెడ్డితో కలిసి కార్పొరేటర్ తోట రామారావు గోవిందమ్మ అందజేశారు . సందర్భంగా వారు మాట్లాడుతు విద్యార్థులు చదువులో బాగా రాణించాలని , పేద బడుగు వర్గాల విద్యార్థులకు చక్కటి బోధన అభ్యాసని అందిస్తున్న పాఠశాల యజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. వచ్చిన అతిథులను పాఠశాల ఉపాధ్యాయుని బృందం శాలువాలతో ఘనంగా సన్మానించారు . అలాగే వచ్చిన అతిథి గణిత ఉపాధ్యాయుడు ఎస్.కె జానిమియా ని సన్మానించారు . ఈ కార్యక్రమంలో నరసింహా రెడ్డి , పూర్ణబిందు , చామకూరి రమేష్ , ఝాన్సీ రెడ్డి , జానిమియా , పాల్గొన్నారు .

## ఐ. ఎన్. టి. ఎస్. ఓ. పరీక్షా ఫలితాల్లో సత్తా చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు



**సూర్య ప్రతినిధి ఖమ్మం**

మంగళవారం ఐ. ఎన్. టి. ఎస్. ఓ. (ఇండియన్ నేషనల్ టాలెంట్ సర్చ్ ఒలంపియాడ్) జాతీయ పరీక్ష ఫైనల్ ఫలితాలలో సత్తా చాటిన విద్యార్థులకు స్థానిక ఖమ్మం మమత హాస్పిటల్ రోడ్ నందు గల శ్రీ చైతన్య పాఠశాలలో బహుమతులు అందజేశారు. వీరిలో ఆరో తరగతి చదువుతున్న బి. వర్షిత్, ఏడో తరగతి చదువుతున్న అక్షర శ్రీ, ఎనిమిదో తరగతి చెందిన లోహిత్, మరియు 9వ తరగతి చెందిన సోహన్ గణేష్, గ్రాండ్ ప్రైసులుగా ల్యాప్టాప్ లను దక్కించుకున్నారు. వీరితో పాటు తొమ్మిదవ తరగతికి చెందిన ఆశ్రిత్, ఎనిమిదో తరగతి చెందిన గోకుల్ శ్రీనాథ్, 9వ తరగతి చెందిన కౌశిక్ రెడ్డి, నాలుగో తరగతి చెందిన అక్షిత్,మరియు ఆరో తరగతి చెందిన శ్రీ హర్షిత మొదటి బహుమతిగా టాబ్ లను మరియు గోల్డ్ మెడల్స్, ఏడో తరగతి చదువుతున్న సాయి సహస్ర ,ఆరో తరగతి చెందిన ఈశాన్, మూడో తరగతి చెందిన గౌతం, ఏడో తరగతి చెందిన ఓం సాయి వర్షిత్, ద్వితీయ బహుమతి స్మార్ట్ వాచ్ మరియు గోల్డ్ మెడల్స్ సొంతం చేసుకున్నారు కన్సోలేషన్ బహుమతి విభాగంలో 140 మంది విద్యార్థులు విజేతలుగా నిలిచారు. దాదాపు 578 మంది విద్యార్థులు గోల్డ్ మెడలు మరియు మెరిట్ సర్టిఫికెట్లు సాధించారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్ అభినందిస్తూ తమ పాఠశాలలో పోటీ ప్రశ్నలలో గెలుపొందే విధంగా కార్యాచరణ రూపొందించడం దానిని అనుసరిస్తూ పాఠ్యాంశాలు బోధించడం వల్లనే ఇటువంటి అద్భుత ఫలితాలు సాధించగలిగామన్నారు. డైరెక్టర్ మల్లంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ తమ విద్యాసంస్థల్లో అనుసరిస్తున్న పాఠ్యప్రణాళిక ద్వారానే ఇటువంటి ఫలితాలు రావడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీ.జీ.ఎం. చేతన్ మాథూర్, కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపల్ టీ.ఎల్.యన్.శర్మ, నాగప్రవీణ, నీరజ, వైస్ ప్రిన్సిపల్స్ రామకృష్ణారెడ్డి, సురేష్, ఐ.పి.ఎల్. ఇన్చార్జి రాజశేఖర్ రెడ్డి, డీన్ కె.వి.ఆర్, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రజతోత్సవాన్ని విజయవంతం చేయాలి...పోట్ల



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**

వరంగల్ మహా నగరంలో జరగనున్న భారత రాష్ట్ర సమితి పార్టీ (బీ అర్ ఎస్ )రజతోత్సవ వేడుకలను పార్టీ శ్రేణులు భారీగా తరలి వచ్చి విజయ వంతం చేయాలని ఆపార్టీ జిల్లా నాయకులు పోట్ల శ్రీనివాసరావు,మాజీ జెడ్పిటిసి సభ్యురాలు పొట్ల కవిత పిలుపునిచ్చారు.పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు అధ్యక్షతన జరిగినసమావేశంలో రజతోత్సవ వేడుక సందర్భంగా భారీ బహిరంగ సభ ఏర్పాట్లపై దిశ నిర్దేశం చేసారని గుర్తు చేశారు.వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించటం జరిగిందని ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధు ఆదేశానుసారం గ్రామస్థాయి నుండి మండల స్థాయి నియోజకవర్గ స్థాయి వారికి ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీ శ్రేణులను సభకు సన్నాయితం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ప్రత్యేక సమావేశాలతో పాటు వాల్ రైటింగ్ పోస్టర్లు జెండాలు తదితర అంశాల పట్ల గ్రామస్థాయి పార్టీని సన్నద్ధం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

బహిరంగ సభకు తరలి వెళ్లేందుకు పార్టీ కార్యకర్తల ఫోన్ నెంబర్లు జాబితాను సిద్ధం చేయాలని భోజనం తాగునీరు తదితర ఏర్పాట్లపై ప్రణాళికలు సిద్ధం చేయాల్సి ఉందని చెప్పారు.గ్రామ మండల పట్టణ ప్రాంతాల్లో పార్టీ జెండా ఆవిష్కరణ ఏర్పాట్లు తదితర అంశాలకు సంబంధించినటువంటి విషయాలను ఈ నెల 15 లోపు మీ నియోజకవర్గాల కార్యాచరణ పై పార్టీ జిల్లా కేంద్రానికి రాష్ట్ర కేంద్రానికి నివేదికల పంపాలని చెప్పారు.ఈ సందర్భంగా సభ జయప్రదం కోరుతూ గ్రామస్థాయి నుండి మండల స్థాయి నుండి గొ పార్టీ శ్రేణులను సమయత్వం చేస్తున్నామని పోట్ల దంపతులు వ్యాఖ్యానించారు.

# శిష్యుడు కోసం గురువుల ఆరాటం

### - రోడ్డు ప్రమాదంలో గాయపడిన 9వ తరగతి విద్యార్థి

### - వైద్య ఖర్చులకు లక్ష రూపాయలు అందించిన ఉపాధ్యాయులు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చావు బ్రతుకుల మధ్య కొట్లాడుతున్న తొమ్మిదో తరగతి విద్యార్థి వైద్య ఖర్చులకు అద్యాపకులు నగదు సహాయం అందించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వియం బంజర నందు 9వ తరగతి చదువుతున్న చౌడవరం గ్రామానికి చెందిన సడియం వంశీ అనే విద్యార్థి సోమవారం పాఠశాల వదిలిన అనంతరం ఇంటికి వెళుతూ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయాల పాలయ్యాడు. మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ ప్రముఖ హాస్పిటల్ నందు చేర్పించారు. బాధితుడి కుటుంబం తల్లిదం డ్రులు రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబం. ఈ పరిస్థితిలో హాస్పిటల్ ఖర్చులు భరించడం కష్టం అని భావించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖాధికారి సత్యనారాయణ వియం బంజర పాఠశాల ఉపాధ్యాయుల మండలంలోని మిగిలిన పాఠశాలల ప్రధానోపాధ్యాయుల, ఉపాధ్యాయుల ఆర్థిక సహాయం అందించిన వలసినదిగా కోరారు.

వారి అభ్యర్థన మేరకు వి యం బంజర పాఠశాల ఉపాధ్యాయులు రూ.65 వేలు, మండలం లోని మిగిలిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు రూ.35 వేలు సేకరించి మొత్తం రూ.1 లక్షలు ఆర్థిక సహాయం అందించి తమ శిష్యుడిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. ఈ మొత్తాన్ని హాస్పిటల్ యాజమాన్యాకి అందజేసారు. విరాళాల సేకరణకు సహకరి ంచిన ప్రధానోపా ధ్యాయులకు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు వి.వి.రామారావు, వనమా నాగేశ్వరరావు , నాళ్ళ సురేష్ బాబు,జి. వీరాస్వామి కు, ఇతర ఉపాధ్యాయులకు, ఇతర దాతలకు పాఠశాల మండల విద్యాశాఖ తరుపున హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేసారు. తమ శిష్యుడు వంశి పూర్తిగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని కోరుకున్నారు. దాతలు ముందుకు వచ్చి నిరుపేద విద్యార్థికి ప్రాణభిక్ష పెట్టాలని పేద తల్లిదండ్రులకు పుత్ర బిక్ష పెట్టాలని కోరారు.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ పకడ్బందీగా చేపట్టాలి.....

### –జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### –ప్రతి దరఖాస్తుకు, దరఖాస్తుదారునికి రశీదు అందించాలి

### –ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు గడువు

### –ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో దరఖాస్తు స్వీకరణ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

రాజీవ్ యువ వికాసం పథకం క్రింద వచ్చే దరఖాస్తుల స్వీకరణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తు స్వీకరణ ప్రక్రియను మంగళవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అప్లికేషన్లు సమర్పించేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ లను పరిశీలించారు.పలువురు దరఖాస్తుదారులతో కలెక్టర్ ముచ్చటించారు. ఏ యూనిట్ లను ఎంచుకున్నారు అని అప్లికేషన్లు క్షుణంగా చదివి పెట్టుకున్న యూనిట్ సంబంధించిన పనిలోఎంత మేరకు అనుభవం ఉన్నది, ఎలాంటి కార్యచరణ చేసుకున్నారు, కుటుంబ సభ్యుల తోడ్పాటు ఉందా అని కలెక్టర్ వాకాబు చేశారు. ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద దరఖాస్తు చేసుకునేందుకు గడువు ఉందని, ఆన్ లైన్ లో దరఖాస్తు సమర్పించేందుకు ఇబ్బందులు ఉన్న వారు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం లేదా సంబంధిత మండల ఎంపిడిఓ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన కౌంటర్ లలో ఆఫ్ లైన్ దరఖాస్తులు కూడా సమర్పించవచ్చని కలెక్టర్ వివరించారు. ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ లేదా ఆదాయ ధృవీకరణ పత్రం, కుల ధృవీకరణ పత్రంతో కలిపి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల స్వీకరణ కోసం 5 కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తు వివరాలను రిజిస్టర్ లో నమోదు చేస్తూ దరఖాస్తుదారులకు రశీదు అందించాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఒక్కొక్క సామాజిక వర్గానికి విడివిడిగా ఒక రిజిస్టర్ లో వివరాలు నమోదు చేసి దరఖాస్తుదారులకు అప్లికేషన్ స్వీకరణ రశీద్ అందించాలని కలెక్టర్ సూచించారు. రాజీవ్ యువ వికాసం పథకంలో 50 వేల నుంచి 4 లక్షల రూపాయల వరకు సబ్సిడీ యూనిట్లు లభిస్తాయని, అభ్యర్థులకు వ్యవసాయేతర యూనిట్లకు 21 నుంచి 55 ఏళ్ళ వయస్సు ఉండాలని, వ్యవసాయ యూనిట్లకు 60 సంవత్సరాల వరకు సడలింపు ఉందని అన్నారు.కలెక్టర్ పరిశీలన సందర్భంగా, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ షఫీ ఉల్లా, సుజాత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 09 ఏప్రిల్ 2025

# ఐజేయు సభ్యత్వాల కార్యక్రమం విజయవంతం

**- ఐజేయు సభ్యత్వాలకు అనూహ్య స్పందన**
**- యూనియన్ రాష్ట్ర హెల్త్ కమిటీ సభ్యులు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే ఖాదర్ బాబా,**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

కష్టాల్లో ఉన్న జర్నలిస్టులకు ఎల్లప్పుడూ అండగా ఉండేది ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ అన్నారు సీనియర్ జర్నలిస్ట్ రాష్ట్ర హెల్త్ కమిటీ మెంబర్ ఎస్.కె ఖాదర్ బాబా. మంగళవారం పట్టణంలోని చెర్రీస్ రెస్టారెంట్ లో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ అధ్యక్షులు నిమ్మగడ్డ శ్రీకాంత్, కల్వకొలను సతీష్ ల ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్ట్, ప్రెస్ క్లబ్ కార్యదర్శి త్రిమూర్తులు,తడికమళ్ళ దేవదానంల అధ్యక్షతన నిర్వహించిన టియుడబ్ల్యూజే ( ఐ జే యు) సభ్యత్వ నమోదు కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభ్యత్వాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కొనే పలు సమస్యలపై చర్చ సాగింది. శాసనసభ్యులు డా. మట్టా రాగమయి దయానంద్ వర్చువల్ గా మాట్లాడుతూ జర్నలిస్టులు తన గెలుపును కాంక్షిస్తూ ఎన్నికల్లో జరిపిన



కృషికి కృతజ్ఞతలు తెలిపారు.. ప్రతి పథకంలోనూ జర్నలిస్టులకు సింహ భాగం ఉంటుందని హామీ ఇచ్చారు.. ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, ఇంటి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కందుల గురవయ్య, ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ కమిటీ కార్యదర్శి రామకృష్ణ, ప్రింట్ మీడియా డివిజన్ కమిటీ నాయకులు మునీర్, ఐ శ్రీనివాసరావు,ఎస్.కె పాషా, తడికమళ్ళ అప్పారావు, కోట అశోక్ రాజా ,గుంట్రు రామకృష్ణారావు, తల్లాడ రాంబాబు, జిల్లెల్ల శ్రీనివాసరావు, లింగగిరి రామకృష్ణ, ప్రభాకర్, రాంబాబు ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి అన్యాయం అయిపోయిన రైతు

**- సుమారు రూ. 15 లక్షల నష్టం.**
**- ప్రభుత్వమే కాపాడాలంటూ వేదన వ్యక్తం చేస్తున్న రైతు..**







**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

అకాల వర్షం రైతన్నకు కన్నీరు మిగిల్చింది. రూపాయి ,రూపాయి అప్పు తెచ్చి పెట్టిన పెట్టుబడి అంతా గాలి దుమారానికి నేల పాలయింది. పంట చేతికి వచ్చింది కదా కోసి మార్కెట్ కి తరలించి అప్పులు తీరుద్దామనుకుంటున్న సమయంలో సోమవారం సాయంత్రం వచ్చిన గాలి దుమారానికి టన్నుల సంఖ్యలో మామిడికాయలు రాలిపోయాయి. వాయు దేవుడిని ఆపే శక్తి లేని రైతన్న , చమర్చిన కళ్ళతో , బరువెక్కిన గుండెతో ఇక చాలు ఈ విధ్వంసం ఆగు వాయుదేవుడా అంటూ ప్రార్థించాడు. కనికరం లేని వాయుదేవుడు చేయాల్సిన నష్టాన్ని చేసి మాయంపైపోయాడు. మండల పరిధిలోని రుద్రాక్షపల్లికి చెందిన ధారావత్ కృష్ణ అనే రైతు సుమారు 30 ఎకరాల మామిడి తోటలను లీజుకు తీసుకుని, అప్పులు తెచ్చి మరి భారీగా పెట్టుబడి పెట్టాడు. దిగుబడి బాగా రావటంతో తెచ్చిన అప్పులు పోను రూపాయి మిగులు తుంది అనుకున్నాడు మరో రెండు రోజులలో కాయలు కోయటానికి సిద్ధమవుతుండగా, ప్రకృతి పగబట్టింది, భగ,భగ మండే సూర్యుడు పక్కకు తప్పుకున్నాడు.వాయువు, వరుణుడు అనుకోని అతిదిలా వచ్చి రైతన్నల ఆశలను అడియాశలు చేశారు. సుమారు 30 నుండి 50 కిలోమీటర్ల వేగంతో వీచిన గాలులకు మామిడికాయలు టన్నుల సంఖ్యలో రాలి కింద పడిపోయాయి. అకాల వర్షానికి సుమారు రూ. 15 లక్షల నష్టం వాటిలినట్లు కృష్ణ తెలిపాడు.

అకాల వర్షం తన నోట్లో మట్టి కొట్టిందని. ఈసారైనా అప్పులు తీరతాయనుకున్నానని, కానీ తన ఆశలన్నీ అడియాశలు అయ్యాయని, తనను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాడు. సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా అకాల వర్షానికి ఎందరో రైతులు బలైపోయారు. వరి, మామిడి, మిర్చి, మొక్కజొన్న, అరటి వంటి పంటలకు భారీగా నష్టం వాటిల్లింది. కాయ కష్టం చేసి ఆరుగాలం శ్రమించిన రైతన్న ప్రకృతి ప్రకోపానికి బలైపోతున్నాడు. తక్షణమే వ్యవసాయ, ఉద్యానవన శాఖాధికారులు జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించి, రైతులను ఆదుకోవాలని ప్రజా సంఘాల నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- ఖమ్మం జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత**

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్ ):**




ప్లాస్టిక్ రైతు సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, గ్రామ పంచాయతీలను అభివృద్ధి పదంలో నడిపించేందుకు ప్రజలు భాగస్వామ్యం కావాలని ఖమ్మ జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత అన్నారు. మంగళవారం బోనకల్ గ్రామ పంచాయతీ పరిధిలోని వన నర్సరీ, స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్, డ్రైనేజీ వ్యవస్థలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి దృష్ట్యా నర్సరీలో మొక్కలను కాపాడేందుకు వాటికి సరిపడా నీరు అందించాలని పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరికి సూచించారు. ప్రజలు పారిశుధ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. డ్రైనేజీల్లో మురుగునీరు నిల్వ లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని, అన్ని గ్రామాల్లో ప్లాస్టిక్ కవర్లను ఉపయోగించకుండా చూడాలని, వాటి వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించి, వారికి అవగాహన కల్పించాలని సిబ్బందికి పేర్కొన్నారు. గ్రామాల్లో మంచినీటి ఎద్దడి రాకుండా మండల అధికారులు పర్యవేక్షణ చేసి తాగునీటిని సరఫరా సక్రమంగా చేయాలన్నారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో రికార్డులను ఆమె పరిశీలించారు. ఈమె వెంట ఎంపీఓ వివిఎస్ శాస్త్రి, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

# గాయాలతో పడి ఉన్న గుర్తుతెలియని వ్యక్తి

**- చికిత్స పొందుతూ మృతి**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**



తీవ్రంగా గాయపడి రోడ్డు ప్రక్కన పడివున్న గుర్తు తెలి యని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన పెను బల్లి మండలంలో చోటు చేసుకుంది. పెనుబల్లి మండలం ముత్తగూడెం గ్రామ శివారులో కల్లూరు వెళ్లే రోడ్డులో గుర్తుతెలియని ఒక వ్యక్తి రోడ్డు పక్కన గాయాలతో అపస్మారక పడి ఉన్నాడు. మంగళవారం ఉదయాన్నే అటుగా వెళ్లే వాహనదారులు రోడ్డు పక్కన పడి ఉన్న వ్యక్తిని గమనించి ముత్తగూడెం చెక్ పోస్ట్ ఇబ్బందికి సమాచారం అందించారు. చెక్ పోస్ట్ సిబ్బంది 108 కి సమాచారం అందించడంతో వెంటనే 108 వాహనం ఘటనస్థలికి చేరుకొని గాయాలతో పడి ఉన్న వ్యక్తిని టెక్నీషియన్ రామకృష్ణ, రాధాకృష్ణ లు పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్ ప్రజ్ఞ ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం ఖమ్మం తరలించే ప్రయత్నం ఉండగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తెల్లవారుజామున గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి వెళ్ళిపోయి ఉండవచ్చని స్థానిక గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తిలింగం తన సిబ్బందితో ఘటనా స్థలికి చేరుకొని పరిశీలించారు. గుర్తుతెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసి వియం బంజర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతుడికి మోచేతి పై ముని ప్రసాద్ అనే పేరు మరో చేయి భుజం మీద పచ్చబొట్లు గుర్తించారు.

# కార్మిక సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలి

**-ట్రేడ్ యూనియన్ మహాసభల ప్రచార పోస్టర్ల ఆవిష్కరణ**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



వైరా పట్టణంలో ఈ నెల 13 వ తేదీన జరగే ట్రేడ్ యూనియ న్ సెంటర్ ఆఫ్ ఇండియా ( టీ.యూ.సీ.ఐ. ) మొదటి మహాసభల సందర్భంగా మండా లపాడు రైస్ మిల్లుల వద్ద మంగళవారం జిల్లా హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కె. పుల్లారావు గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హమాలీలను ఉద్దేశించి పుల్లారావు మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల మేలుకోసం సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయాలని కోరారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ , స్కీమ్ వర్కర్ల సమస్యలపై చర్చించే ఈ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘ నాయకులు రామినేని సీతయ్య పుచ్చ జోగారావు, రేగుముడి శ్రీను, పురం వెంకటేశ్వరరావు, పుచ్చ అశోక్ , కత్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

# నీలం అర్జున్ అగస్త్యను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



మండల పరిధిలోని బనిగండ్లపాడు మాజీ ఎంపీటీసీ నీలం రవికుమార్ అన్న టీచర్ నీలం అజయ్ కుమార్ ప్రమీల రాణి కుమారుడు చందన అశోక్ కుమారుడు నీలం అర్జున్ అగస్త్య అన్నప్రాసన కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకరెడ్డి, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ యన్నం పిచ్చిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుమోలు వెంకట కృష్ణారావు, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు తల్లపురెడ్డి నాగిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శీలం శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ వేమిరెడ్డి.వెంకట రెడ్డి, శివాలయం కమిటీ వైస్ చైర్మన్ పెద్ద మళ్ళ మోహన్ రావు తో కలిసి చిరంజీవి అర్జున్ అగస్త్య ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి.మోక్షం, వేమిరెడ్డి రామిరెడ్డి పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 09 ఏప్రిల్ 2025

# క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి

**-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**-ప్రగతి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ప్రారంభించిన సాబీర్**




**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-**

క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని, ఓటమిని స్ఫూర్తిగా తీసుకొని గెలుపుకోసం కృషి చేయాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా క్రీడాకారులను కోరారు. పట్టణంలోని ప్రగతి మైదానంలో ఏర్పాటు చేసిన ప్రగతి ప్రీమియర్ క్రికెట్ లీగ్లో పాల్గొంటున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు, నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ యువకులు, విద్యార్థులు క్రీడా, సంస్కృతికరంగాలవైపు ధ్రుష్టి సారించాలని సూచించారు.యువత ఆధునికపోకడలకు ఆకర్షితులవ కుండా మంచి మార్గాన్ని ఎంచుకొని మంచి భవిశ్యత్తుకు బాటలు వేసుకోవాలని కోరారు. వేసవి సెలవుల్లో క్రీడా నైపుణ్యాన్ని పెంచుకొని భవిష్యత్తులో జరిగే రాష్ట్ర, జాతీయ స్థైపోటీల్లో రాణించాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారని, క్రీడామైదానాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నారని, వారి కృషికి క్రీడాకారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంచర్ల జమలయ్య, కత్తెర రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

**-తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యాస రోశయ్య పిలుపు**



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) -**

తెలంగాణ రైతు సంఘం (ఎఐకెఎస్)ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నా ను జయప్రదం చెయ్యాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యాసా రోశయ్య కోరారు.మండల కేంద్రంలో మంగళవారం జరిగిన సమావేశంలో రోషయ్య మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తోంద న్నారు.కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన 2 లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని,పంటల బీమా పథకం అమలు చేయాలని డిమాండ్ చేసారు.మిర్చి క్వింటాకు 25 వేల రూపాయల ధర చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేయాలని,పత్తికి క్వింటాకు రూ 16 వేలు మద్దతు ధర కల్పించాలన్నారు.సన్న వడ్లకు ప్రభుత్వం ప్రకటించిన రూ 500 బోనస్ చెల్లించాలని డిమాండ్ చేసారు. పలు రైతు సమస్యల పరిష్కారం కొరకు బుధవారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఏఐకేఎస్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం లో ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని యాసా రోషయ్య కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, యలంకి మధు, సిహెచ్ రాజేశ్వరరావు,వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో మిల్లులకు తరలించాలి

**- అదరపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి పర్యటన.**

**-కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి**

**- రైస్ మిల్లులు - తహసిల్దార్ కార్యాలయంలో ప్రభుత్వ భూమి రికార్డుల తనిఖీ**







**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

ధాన్యాన్ని కొనుగోలు చేసిన 24 గంటలు రైస్ మిల్లులకు తరలించాలని ధాన్యం మిల్లులలో ధాన్యం దిగుబడి సకాలంలో పూర్తిచేసి హమాలీల కొరత లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తెలిపారు. అదనపు కలెక్టర్ పెనుబల్లి మండలంలో మంగళవారం పర్యటించారు. పెనుబల్లి మండలం మండాలపాడు గ్రామంలో సూర్య తేజ రైస్ మిల్లుని అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. పూర్తిచేసి హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. అనంతరం పెనుబల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ప్రభుత్వ భూమి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని, వేసవి కాలం నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు మౌళిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. చల్లని త్రాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకేట్లు, నీడ ఉండేలా చూసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తేమ శాతం రాగానే కొనుగోలు చేయాలని, నాణ్యతా ప్రమాణాలు తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్ని బ్యాగులు, టార్ఫాలిన్ సంచులు, ప్యాడీ క్లీనర్, తేమ యం్ర తాలు, వెయింగ్ యంత్రాలు అందుబాటులో పెట్టుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటలలో రైస్ మిల్లులకు తరలించాలని, అవసరమైన వాహనాలు సన్నద్ధం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, కల్లూరు ఆర్డీఓ ఎల్. రాజేందర్, తాసిల్దార్ గంట ప్రతాప్, ఆర్ ఐ భాస్కర్, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్భంధ పాలన సాగిస్తోంది

**-బీఆర్ఎస్ వైరా నియోజకవర్గం నాయకులు లకావత్ గిరిబాబు**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధ పాలన కొనసాగిస్తుందని బిఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మాచినపేట గ్రామంలో గిరిబాబు ఒక ప్రకటన విడుదల చేశారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఈ నెల 27వ తేదీన జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభను అడ్డుకుందుకే ప్రభుత్వం సిటీ పోలీస్ యాక్ట్ ను అమలు చేసిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నాయకుల మీద కుట్ర పూరితంగా వ్యవహరిస్తు కేసులు బనాయిస్తూన్నారని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీలు అమలు చేయడం లేదని,పథకాల అమలుపై ప్రశ్నించిన వారి గొంతును నొక్కేందుకు ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అధికారం పార్టీ నేతలు ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలపై కేసులు పెడుతూ పోలీసు వ్యవస్థను తన సొంత ఎజెండాకు వాడుకుంటున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ఉద్యమకారులని, కేసులు, జైళ్ళకు భయపడరని తెలిపారు. రజతోత్సవ సభ జరగకుండా సీఎం రేవంత్ రెడ్డి చేసే ఎత్తుగడలను తిప్పి కొడతామని హెచ్చరించారు. ప్రభుత్వం సిటీ పోలీస్ యాక్ట్ను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పథకాలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందని లకావత్ గిరిబాబు పేర్కొన్నారు.

# ఆర్ఎస్ఎస్ బిజెపిల ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం




**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ తో పాటు నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలి. తేలే రాకేష్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు బిజెపి కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా కార్మిక శ్రామిక రైతాంగ వ్యవసాయ కార్మిక విద్యార్థి యువజన మహిళ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం అని తేలే రాకేష్ పిలుపునిచ్చారుఆర్ఎస్ఎస్ బిజెపి ల ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడండి అని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా కామేపల్లి మండలం కొత్త లింగాల వద్ద ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక శ్రామిక రైతాంగ వ్యవసాయ కార్మిక విద్యార్థి యువజన మహిళ వ్యతిరేక విధానాల అవలంబిస్తూ,కార్పొరేట్ వర్గానికి సంపదను దోచిపెడుతున్నారన్నారు. ఇంకోపక్క మతాల మధ్య విద్వేశాలను రెచ్చగొడుతూ మతసామరస్యాన్ని దెబ్బ తీస్తూ,మత రాజకీయాల చేస్తూ మతాలపైన రాజకీయ లబ్ధి పొందుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించాలని పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ తో పాటు నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని కార్మికుల రైతాంగ వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వారు అన్నారు. నూతన విద్యా విధానాన్ని రద్దు చేసి నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని వారు డిమాండ్ చేశారు ఆర్ఎస్ఎస్ బిజెపిల ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడే అందుకు ప్రజలు వాస్తవ పరిస్థితిని గమనించి పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ నాయకులు చల్లా రాజు రామారావు రాము వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలకు సిద్ధం కావాలి

**-బీజేపీ సత్తా చాటి తిరుగులేని శక్తి గా నిలపాలి**

**-బీజేపీ రాష్ట్ర నాయకులు వీరెల్లి లక్ష్మయ్య**




**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని బీజేపీ రాష్ట్ర నాయకులు వీరెల్లి లక్ష్మయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ అధ్యక్షతన మంగళవారం ముఖ్యకార్యకర్తల సమావేశం ను నిర్వహించారు. ఈసందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు వీరెల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ...స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ సత్తా చాటి తిరుగులేని శక్తి గా నిలపాలని సూచించారు.పార్టీ బలోపేతంలో ప్రతి కార్యకర్త పాలు పంచుకోవాలని అన్నారు.కేంద్రం ప్రవేశపెట్టిన పథకాల పై క్షేత్ర స్థాయిలో ప్రచారం చేయాలని సూచించారు. స్థానిక సంస్థల నాటికి పార్టీని మరింత బలోపేతం చేయాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు సుదర్శన్, రవికుమార్.అనంతు ఉపేందర్ గౌడ్,మన్నె రాదా కృష్ణ, సూరేపల్లి జ్ఞాన రత్నం,సయ్యద్ మోహినిద్దీన్,నున్న వెంకయ్య, కంచర్లబోయిన వెంకటరమణ,కొండ హర్ష,కందరబోయిన గోవింద రావు,లక్ష్మీనారాయణ,బాల వెంకటేశ్వర్లు,కొండ రాజా, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల సర్వేను విజయవంతం చేయండి

**-పోరాటాల ద్వారానే సమస్యల పరిష్కారం**

**-సిపిఎం పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం: బొంతు రాంబాబు**

**వైరాసూర్యమేజర్ న్యూస్::-**

సిపిఎం వైరా రూరల్ మండల పార్టీ విస్తృతస్థాయి సమావేశం పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వర అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశంలో సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం పాల్గొని మాట్లాడుతూ మండలంలో గల గ్రామాల్లో ప్రజలు ఎదురొంటున్న సమస్యలను గుర్తించి అధ్యయనం సర్వే చేసి వాటి పరిష్కారం కోసం సమర శీల పోరాటాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈనెల 12 నుండి 16 వరకు ప్రతి గ్రామంలో ఉన్న సమస్యలను సర్వే అధ్యయనం చేసి ఆయా సమస్యలను తెలియజేస్తూ ఈనెల 17 నుండి 19 వరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ధర్నాలు నిర్వహించాలని ఆయన కోరారు అదేవిధంగా మొత్తం మండలంలో గల సమస్యలు అన్నింటిని గుర్తించి సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 21న వైరా తాసిల్దార్ కార్యాలయం వద్ద మహాధర్నా జరుగుతుంది అని ఈ కార్యక్రమానికి ప్రజలను అధిక సంఖ్యలో సమీకరించి విజయవంతం చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు పాల్గొని మాట్లాడుతూ ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒకటో, రెండో అమలు పరచ్చిందని మిగతాపథకాలు అమలు పర్చాలని అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంపు మన దేశపు వ్యవసాయపు ఉత్పత్తులు, మనవస్తువులపై విధించిన శుంకాల మూలంగా వ్యవసాయ రంగం,



ఆక్వా రంగం దెబ్బ తింటుందని అన్నారు. ప్రత్యా మ్నాయంగా పొరుగు దేశం కి ఉత్పత్తు లును ఏక్స్పోర్ట్ చేసి వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, పార్టీ వైరా రూరల్ మండలకార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు శ్రీనివాసరావు, షేక్ మజీద్, ద్రోణాదుల నాగేశ్వరరావు, మేడ శ రాబంది, బాణాల వెంకట్రావమ్మ, చిత్తారు నాగరాజు, చిత్తూరు లక్ష్మణ్, పార్టీ సీనియర్ నాయకులు పారుపల్లి కృష్ణారావు, తుమ్మల జాన్ పాపయ్య, రుద్రాక్షల వెంకటాచారి , షేక్ జానిమియా, శాఖా కార్యదర్శులు బాణాల కృష్ణమాచారి, గడేపల్లి సుబ్బారావు, దొంతే బో యిన గంటమ్మ, షేక్ మజీద్బి, గ్రామాల పురుషోత్తం, షేక్ బిలాల్, గాలి సాంబశివరావు, ఏండ్లూరి రాధాకృష్ణ, షేక్ రెహానా, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫ్రీ మెగా హెల్త్ క్యాంప్

**ఖమ్మం, సూర్య(మేజర్ న్యూస్)**





మన ఆరోగ్యమే ప్రధాన లక్ష్యం గా ఏర్పరచుకొని యశోద హాస్పిటల్ వారిచే ఖమ్మం పట్టణంలోని ఐ .ఎం. ఏ హాల్ నందు ఏర్పాటుచేసిన మెగా హెల్త్ క్యాంప్ ను ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ కార్పొరేటర్ కమర్తకు మురళి అన్నం సేవా ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరావు ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మేయర్ నీరజ మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ల సేవాగుణం మరువలేనిది అని అసోసియేషన్ వారు నిర్వహించే ప్రతి కార్యక్రమంలో ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్లు వారి కుటుంబ సభ్యులను కూడా ఈ అవకాశం ఉన్నందువలన ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేయర్ సూచించారు. 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి మాట్లాడుతూ, రాష్ట్రంలోని 17,000 సభ్యులు ఉన్న సంఘం ఫోటోగ్రాఫర్లు పది రూపాయల సహాయంతో మరణించిన ఫోటోగ్రాఫర్ల కుటుంబాలకు 1,70, 000 రూపాయలు నుండి 2, లక్షల వరకు అంతేకాక వారి పిల్లల చదువులకు ఆర్థిక సాయం చేయడంలో రాష్ట్రంలోని నెంబర్ వన్ సంఘంగా ఉన్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎల్ఈడి అసోసియేషన్ అధ్యక్షులు అశోక్ ఖమ్మం జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల అధ్యక్షులు మారగాని వెంకట్, జిల్లా కోశాధికారి నీరుడు తిరుపతిరావు ఖమ్మం పట్టణ అధ్యక్షులు కమటం రఘు ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు మల్లెల వీరన్న చింతకాని మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు ముదిగొండ అధ్యక్షులు వీరబాబు మధిర మండల అధ్యక్షులు పార్వతి బోనకల్ మండల అధ్యక్షులు నరసింహారావు ఖమ్మం పట్టణ ప్రధాన కార్యదర్శి రంజిత్ కోశాధికారి కేవస్ బాబా జిల్లా నాయకులు ఆర్.కే.బాబాయ్ ఆకుల రాంబాబు సంగయ్య జంగం దామోదర్ శ్రీను,సాయి,తిరుపతిరావు, శ్యామ్, రవి నరేష్, శంకర్, అనిల్, ఓమేగా శ్రీకాంత్,కిశోర్, శివ,సాయి డిజి ప్రెస్ నరసింహారావు, దాదాపుగా 300 మంది ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ సభ్యులు పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో సిబ్బందికి భోజనాలు ఏర్పాటు చేసిన సాయి ల్యాబ్ నరసరావు ఆర్థిక సహాయం చేసిన అరుణ్ స్టూడియో అరుణ్ ,ఐ మార్క్ జగన్ సహాయ సహకారాలు అందించిన వారికి ధన్యవాదాలు తెలిపారు.

# ఉపాధి హామీ కూలీకి తీవ్ర గాయాలు

**-మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలింపు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీ ప్రమాదవశాత్తు పడి తీవ్ర గాయాలైయ్యాయి: మండలం లోని బైరవునిపల్లి గ్రామానికి చెందిన కోలా లక్ష్మి అనే ఉపాధి కూలి రోజు మాదిరిగానే మంగళవారం ఉపాధి హామీ పనుల కోసం వెళ్లింది. పని చేస్తుండుగా... ప్రమాదవశాత్తు పని చేసే చోట కింద పడింది. దీంతో కాలు చిప్ప తొలిగింది. కనీసం ప్రథమ చికిత్స కిట్టు కూడ లేకపోవటంతో సహచర కూలీలు ప్రత్యేక ఆటోలో ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. ప్రథమ చికత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఓ ప్రవేట్ హాస్పిటల్స్ కు. తరలించారు. దాదాపు రూ.1 లక్ష వరకు ఖర్చులు అవుతుందని బాధితురాలి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.ఉపాధి హామీ పథకం పనులు చేసే చోట కనీస సౌకర్యాలు లేకపోవటంతో పాటు ప్రథమ చికిత్స కిట్టు కూడ లేకపోవటం పట్ల కూలీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాధితురాలి కుటుంబంలో ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కూలీలు డిమాండ్ చేస్తున్నారు.

# ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు మంగళవారం అనంతనగర్ లో ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ చేశారు.గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనుల వద్దకు వెళ్లి... కూలీలకు ప్యాకెట్ల తో పాటు...వివిధ రకాల మందులను అందించారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్త,ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకుడు తిగుళ్ల భాస్కర్ లు మాట్లాడుతూ...ఉపాధి పథకం వద్ద కూలీలు ఎండ తీవ్రత గురి కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంటమళ్ల పుల్లమ్మ,పథకం మేట్లు పాకనాటి సీతారామిరెడ్డి, ఆనం వెంకటరెడ్డి.కర్ల బాలస్వామి,పి.మాధవి, చింతమళ్ల యశోధ, పగడాల సైదులు.బిందె ముత్తయ్య.మందడి చంద్రయ్య,చింతమళ్ల వెంకటరమణ, కె.సుశీల రాయి జయమ్మ -తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్లో ధాన్యం కొనుగోలు ప్రారంభం

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండలం కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ లో ఏర్పాటు చేసిన డీసీఎంఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో కాంటాలు మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కేంద్రం ఇంచార్జీ నవీన్ మాట్లాడుతూ...రైతులు కొనుగోలు కేంద్రం ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రైతులు దళారులను ఆశ్రయించకుండా కేంద్రంలో ధాన్యం ను విక్రయించి మద్దతు ధర ను పొందాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు.రైతులు మార్కెట్ యార్డ్ కి ధాన్యం ను తీసుకరావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రైతు ప్రతినిధులు కాశిబోయిన అయోధ్య,గడ్డం గురవయ్య,పల్లపు గురుస్వామి,చింతమళ్ళ సీతరాములు,మేకల బాబు, లింగం యలమంద, పుట్టా సత్యనారాయణ. మన్నె వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## పాపకొల్లులో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం –ఏఈ సతీష్



**జూలూరుపాడు, సూర్య(మేజర్‌న్యూస్) -** మండలంలోని పాపకొల్లు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో బుధవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని మండల విద్యుత్ శాఖ ఏఈ సోమనపల్లి సతీష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాపకొల్లు సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మత్తులు జరగనున్నాయని, ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని పేర్కొన్నారు. పాపకొల్లు పరిధి గ్రామాల రైతులు, ప్రజలు విద్యుత్ శాఖ వారికి సహకరించాలని ఏఈ కోరారు.

## కోయగూడెం భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

### రేపాకుల శ్రీనివాస్

### హైకోర్టు తీర్పు అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతి

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** గౌరవ హైకోర్టు తీర్పు అమలు చేసి కోయగూడెం ఓసీ 2 ఫిట్ 2, 3 భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని భూ నిర్వాసితుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం టేకులపల్లి మండలంలోని లచ్చగూడెం లో జిల్లా కలెక్టర్ ను కలిసి నిర్వాసితుల సమస్యను విన్నవించారు. ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య కూడా జిల్లా కలెక్టర్ కు లేఖ రాశారని తెలిపారు.సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల గిరిజన నిర్వాసితులు అన్యాయానికి గురవుతున్నారన్నారు .హైకోర్టు తీర్పు ఇచ్చినా అధికారుల నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు.వెంటనే సమస్య పరిష్కారం చేస్తానని, హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితుల సంఘం నాయకులు దొడ్డ సంపత్ కుమార్, దొడ్డ కోటేశ్వరరావు, చీమల క్రిష్ణ, దొడ్డ లక్ష్మయ్య, దనసరి భారతమ్మ,కొర్స లక్ష్మి, పాల్గొన్నారు.

## ఉద్దీపకం' ప్రాధాన్యాన్ని వివరించాలి – ఐటిడిఎ పిఓ రాహుల్



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** ఇంగ్లిష్, గణితంలో కనీస సామర్థ్యాల్లో నైపుణ్యం పెంపొందించేందుకు ప్రవేశ పెట్టిన ఉద్దీపకం వర్క్‌బుక్స్, వేదిక్ మ్యాథ్స్ ప్రాధాన్యాన్ని విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వివరించాలని భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఉపాధ్యాయులకు సూచించా రు. మంగళవారం టేకులపల్లి మండల కేంద్రంలోని ఏ కాలనీ తండాలో ఉన్న గిరిజన ప్రాథమిక పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేశారు.ఆశ్రమ పాఠశాలలను సందర్శించిన ఆయన ఉద్దీపకం వర్క్‌బుక్స్, వేదిక్ మ్యాథ్స్‌కు సంబంధించి పాఠ్యాంశాలను విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారనే విషయాన్ని స్వయంగా ఆయన పరిశీలించారు. విద్యార్థులతో బోర్డుపై రాయించి, ఒక్కో విద్యార్థిని లేపి ప్రగతిని పరిశీలించారు.1 నుంచి 5 తరగతి వరకు చదువుతున్న పిల్లలు ఇంగ్లిష్ చదవడం, రాయడం, లెక్కలు చేయడంలో వెనుక బడిపోతున్నందున వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు గిరిజన సంక్షేమ సహాయ అధికారులు సూర్ణపాక రాధమ్మ, హెచ్‌ఎంలు బానోత్ అమర్ సింగ్, ఉపాధ్యాయులు ఎల్ విజయ పాల్గొన్నారు.

## దేశం గర్వపడే తీర్పు



**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)-** హైదరాబాద్, దిల్ సు ఖ్‌నగర్‌లో జరిగిన భయానక ఉగ్రదాడికి సంబంధించి మంగళవారం హైకోర్టు తమ తుది తీర్పును వెలువరించింది.ఈ తీర్పు దేశ ప్రజలు గర్వించదగినదని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ అన్నారు. దేశ ప్రజల మనసులను కలిచివేసిన ఆ దారుణ ఘటనకు బాధ్యులైన ఉగ్రవాదులకు ఉరిశిక్షను ఖరారు చేస్తూ న్యాయస్థానం గౌరవనీయమైన తీర్పును ఇచ్చిందన్నారు.ఈ తీర్పుతో పాటు, దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయక బాధితులకు న్యాయం చేకూరినట్టయిందన్నారు. దేశ భద్రతకు ముప్పుగా మారే నేరస్తులకు సరైన శిక్ష విధించడమే న్యాయవ్యవస్థ పట్ల ప్రజల విశ్వాసాన్ని పెంపొందించే మార్గమన్నారు.ఈ తీర్పు దేశవ్యాప్తంగా ఉగ్రవాదానికి గట్టి హెచ్చరికగా నిలవనుందని, భద్రతా వ్యవస్థ, దర్యాప్తు సంస్థలకు అభినందనలు తెలిపారు.

## ఆరోగ్యకరమైన సమాజానికి అంగన్వాడీ కృషి





### బాలల అభివృద్ధికి బలమైన అడుగు

### గర్భిణీ మహిళలు తల్లులకు పోషణపై అవగాహన

### ఆరోగ్యానికి మార్గం పోషణ్ పక్వాడ

**చుంచుపల్లి,సూర్య(మేజర్‌న్యూస్) -** పిల్లలు భవిష్యత్తులో ఆరోగ్యంగా ఉండాలంటే చిన్ననాటి నుండే సరైన పోషకాహారం ఎంతోకీలకం. ఈ లక్ష్యంతోనే ప్రభుత్వం ప్రారంభించిన పోషణ్ అభియాన్‌లో భాగంగా ప్రతి సంవత్సరం మార్చి 20 నుండి ఏప్రిల్ 3 వరకు "పోషణ్ పక్వాడ" కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా పోషకాహారంపై అవగాహన పెంపొందించడానికి,పిల్లలు, గర్భిణీమహిళలు, తల్లులలో సజీవ చైతన్యం నింపేందుకు అంగన్వాడీ కేంద్రాలు విశేష కృషి చేస్తున్నాయానే చెప్పాలి. కొత్తగూడెం పట్టణంలోని చుంచుపల్లి మండలం కిన్నెరస్టీల్,వెంకటేశ్వర కాలనీ అంగన్వాడీ కేంద్రంలో ఈ సంవత్సరం పోషణ్ పక్వాడ సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఇందులో భాగంగా పోషకాహార ప్రదర్శన స్థానికంగా లభ్యమయ్యే కూరగాయలు,కందులు, మిల్లెట్లు ఆధారంగా తయారు చేసిన ఆరోగ్యకరమైన ఆహారాలను ప్రదర్శించారు. తల్లులకు, మహిళలకు శరీరానికి అవసరమైన పోషకతత్వాల గురించి వివరించడమేకాకుండా సరైన ఆహార అలవాట్లు ఎలా ఉండాలో సూచనలు ఇచ్చారు.అంగన్వాడీ కేంద్రాల్లో స్థానికంగా లభించే తక్కువ ఖర్చుతో అధిక పోషక విలువలున్న ఆహార పదార్థాల ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.చిన్నపిల్లలకు,గర్భిణీలకు ఉచిత ఆరోగ్యతనిఖీలు, బరువు కొలవడం, హీమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు.గర్భధారణ సమయంలో తినాల్సిన ఆహారం, పుష్కలమైన పాల ఉత్పత్తికి అవసరమైన పోషకతత్వాలు గురించి సూచనలు ఇచ్చారు.చిన్నారులు పోషకాహారంపై నాటికలు, పాటల ద్వారా సందేశాన్ని అందించారు.పోషణ్ పక్వాడ పథకంతో ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి నాంది పలుకుతూ అంగన్వాడీ టీచర్ల కృషి, స్థానిక ప్రజల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈకార్యక్రమంలో సీడీపీఓ పద్మశ్రీ,సెక్టార్ సూపర్వైజర్, సీతామంగమ్మ అంగన్వాడీ టీచర్లు శ్రీపతిరాజేశ్వరి,ఏర్పుల గునమ్మ,ఆయాలు జి.పద్మ,ఎల్.గంగా,ఎం విజయలక్ష్మి తల్లులు,గర్భిణీ స్త్రీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## క్విజ్ కార్యక్రమాలు పిల్లలలో శాస్త్రీయ వైఖరిని పెంపొందిస్తాయి





### జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరాచారి

**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** జిల్లా స్థాయిలో జరిగే ప్రతిభాపాట పోటీలు, క్విజ్‌లు పిల్లలలో శాస్త్రీయ వైఖరిని పెంపొందిస్తాదని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరాచారి అన్నారు. మంగళవారం కొత్తగూడెంలోని జిల్లా విద్యా శిక్షణ కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి మ్యాక్స్ అండ్ సైన్స్ క్విజ్ కార్యక్ర మం ముగింపు ఉత్సవానికి అయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లా డారు. రాష్ట్రీయ ఆవిష్కార అభియాన్ కార్యక్రమాలలో భాగంగా 8, 9 తరగతిల విద్యార్థిని విద్యార్థులకు జిల్లాస్థాయిలో మ్యాథ్స్, సైన్స్ కార్యక్రమం నిర్వహించడం ఆనందదాయకమని, పాల్గొన్న ప్రతి విద్యార్థి జీవితంలో ఒక గొప్ప శాస్త్రవేత్త కావాలని ఆశీర్వదించారు. అనంతరం జిల్లా స్థాయి కార్యక్రమ విజేతలను జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్ ప్రకటించారు. 9వ తరగతిలో జిల్లా స్థాయి ప్రథమ స్థానాన్ని, జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాల పాల్వంచకు చెందిన సిహెచ్. రేణుక లక్ష్మీ మణి ద్వితీయ స్థానాన్ని, పాల్వంచ మండలం కొమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్.సుబ్రహ్మణ్యం, తృతీయ బహుమతిని, భద్రాచలం కొర్రాజలగుట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎం.భరత్ చంద్ర కైవసం చేసుకున్నారు. ఎనిమిదవ తరగతి నుండి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాల పాల్వంచకు చెందిన బి. జాహ్నవి, ద్వితీయ స్థానాన్ని భద్రాచలం కోర్రాజుల గుట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కే.భవ్య శ్రీ, తృతీయ స్థానాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చంద్రుగొండకు చెందిన ఎన్. గీతిక కైవసం చేసుకున్నారు. విజేతలకు బహుమతులుగా గణితము, సైన్స్ కు సంబంధించిన పుస్తకాలు,సైన్స్ కిట్ అందజేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా నలుమూలల నుండి 120 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమ్మిళిత విద్య కోఆర్డినేటర్ ఎస్కే సైదులు, ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్ సతీష్ కుమార్ పాల్గొనగా కార్యక్రమానికి సమన్వయకర్తగా జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్ వ్యవహరించారు.

## సన్న బియ్యం లబ్దిదారుని ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

### పాల్గొన్న కలెక్టర్, ఐటిడిఏ పీఓ



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** టేకులపల్లి మండలంలోని లచ్చగూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణి కార్యక్రమంలో భాగంగా మంగళవారం లచ్చగూడెం గ్రామంలోని సన్న బియ్యం లబ్దిదారులు గుమ్మడి సురేష్, శశికల ఇంట్లో ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, భద్రాచలం ఐటిడిఏ పీఓ రాహుల్ భోజనం చేశారు. వారితో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల అందుతున్నాయా అని వారిని అడిగారు. అతి త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు ప్రక్రియ మొదలవుతుందని వారికి తప్పకుండా కేటాయిస్తామని హామీ ఇవ్వడంతో కుటుంబికులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణి పథకం ఒక్కటే కాకుండ, ప్రభుత్వం అందించే పథకాలు అన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య, కలెక్టర్ జీతేష్ వి పటేల్, పీఓ రాహుల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్, ఉమా, తహశీల్దార్ నాగ భవాని, డిఎస్పీ చంద్ర భాను, ఎంపీడీఓ రవీందర్ రావు, ఎంపిఓ గణేష్ గాంధీ, సిఐ తాటిపాముల సురేష్, ఎస్సైలు పోగుల సురేష్, శ్రీకాంత్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవా నాయక్, నాయకులు ఈది గణేష్, మోకాళ్ళ పోశాలు, రెడ్యానాయక్, వీరభద్రం, బండ్ల రజినీ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన







**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని కోయగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం శంకుస్థాపన చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపికైన 403 ఇండ్లకు పనులు మొదలు పెడుతున్నామన్నారు. ప్రతి లబ్ధిదారుడుసొంతగా నిర్మించుకుంటే మంచిదని, ఎక్కువ కొలతలు పెట్టి ,ఖర్చు పెరిగి ఇబ్బంది పడొద్దన్నారు. అతి త్వరలో మండల పరిధిలోని అన్ని గ్రామాలలో, అర్హులైనకుటుంబానికి ఇండ్లను మంజూరు చేయిస్తామని, ఎలాంటి లోటుపాటులు లేకుండా ,నిజమైన పేదవాళ్ళని గుర్తించి ,పారదర్శకంగా ఎంపిక ,పక్రియ నిర్వహించి ,వారికిఈ పథకాన్ని అందజేసే విధంగా, అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రజాప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపిన విధంగా ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామన్నారు. రైతును రాజు చేసే విధంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు చేపడుతుందని, దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణాలో సన్న బియ్యం ఉచితంగా ఇస్తుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ.. లబ్ధిదారులు సొంత నిర్ణయాలతో ఇంటిని నిర్మిచుకుంటే ఖర్చు పెరగదన్నారు. ఖర్చు పెంచి నిర్మాణం చేస్తే ఇబ్బంది పడతారని వివరించారు. భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్, గృహనిర్మాణ శాఖ పిడి శంకర్, తహశీల్దార్ నాగాభవాని, ఎంపీడీఓ రవీందర్ రావు, డీఎస్పి చంద్రభాను, ఎంపిఓ గణేశా గాంధీ, సిఐ తాటిపాముల సురేష్, ఎస్సైలు సురేష్, శ్రీకాంత్, కాంగ్రెస్ నియోజక వర్గ నాయకులూ కోరం సురేందర్, మాజీ సర్పంచ్ కోరం ఉమా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్యా దేవా నాయక్, నాయకులు ఈది గణేష్, మోకాళ్ళ పోశాలు, రెడ్యానాయక్, వీరభద్రం, బండ్ల రజినీ, శ్రీనివాస్, శశికల, సరిత, రజియా, శంకర్, ముచ్చా సుధాకర్, బానోత్ రవి, భద్రు, సర్దార్, లక్కినేని శ్యామ్,ధర్మయ్య, తులసి రాం, మంగీలాల్, హనుమంతు, బన్సీ, కోటి జింకల రాజు, రాందాస్, ఖానా, సుధాకర్, బానోత్ సురేందర్, సుభాష్ చంద్ర బోస్, సామినేని సాయి, శివాజీ, జాల గణేష్, వినయ్, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితర నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు చేరిన విద్యార్థుల ఏకరూప దుస్తులు

## పాఠశాలల పున:ప్రారంభం రోజున విద్యార్థులకు అందిస్తామన్న ఎంఈఓ



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులకు సంబంధించిన యూనిఫాం క్లాత్ మంగళవారం మండల విద్యాశాఖ కార్యాలయానికి చేరాయి. యూనిఫామ్ క్లాత్ ను మహిళ స్వయం సహాయక సంఘాల ద్వారా కుట్టించి ప్రభుత్వం విద్యా సంవత్సరం 2025 విద్యా సంవత్సరం పున:ప్రారంభం నాటికీ విద్యార్థులకు యూనిఫామ్ అందిస్తామని మండల విద్యాశాఖ అధికారి జుంకీలాల్ పేర్కొన్నారు. ఏకరూప దుస్తులను మండల వివిధ గ్రామాల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులకు అందయచేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరస్వామి, లక్ష్మణ్, ఐఆర్పి శ్రీను, ఎంఆర్సి, సిఆర్పి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రుగొండలో ఈదురుగాలులలతో కూడిన భారీ వర్షం

## గాలి బీభత్వానికి దెబ్బతిన్న మామిడి, మిర్చి, వరి,



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** చంద్రుగొండ మండల వ్యాప్తంగా సోమవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో ఈదురు గాలులకు మామిడి, మిర్చి, వరి, పంటలు దెబ్బతిన్నాయి. ఇప్పటికే ఆశించిన మేర మామిడి దిగుబడి లేకపోవడంతో రైతులు నిరాశగా ఉన్నారు.ఇప్పుడిప్పుడే చేతికి వస్తున్న మామిడి ఈ ఈదురు గాలులతో పూర్తిగా రాలిపోయాయి.కోతకు సిద్ధంగా ఉన్న మిర్చి, పంట కల్లాలో ఆరబోసిన మిర్చి తడిసి ముద్దయ్యాయి, చేతికొచ్చిన యాసంగి వరి ఈదురు గాలులతో పూర్తిగా నేలకొరిగింది. ఈఈదురు గాలుల వర్షం రైతులను మరింత నష్టాల్లోకి నెట్టింది. ఇప్పటికే కష్టాల్లో ఉన్న తమను ప్రభుత్వమే ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

# జేవిఆర్ కార్మికులకు పురుగులతో కూడిన అల్పాహారం భోజనం సరఫరా

## ఇడ్లీలో ఇసుక .. ఆందోళనలో కార్మికులు.

## చోద్యం చూస్తున్న ఏఐటీయూసీ, ఐఎన్ టియుసి నాయకులు.

## ఆగ్రహం వ్యక్తం చేస్తున్న హెచ్ఎంఎస్ నాయకులు.





ఇడ్లి లో ఇసుక వచ్చింది అని వాపోతున్న కార్మికులు
అన్నం లో బొద్దింక వచ్చిన దృశ్యం

**కొత్తగూడెం సింగరేణి సూర్య, (మేజర్న్యూస్)-** సింగరేణి కొత్తగూడెం ఏరియాలో గల సత్తుపల్లిలోని జేవిఆర్ ఓసిలోని కార్మికులకు పురుగులతో కూడిన ఆహారం క్యాంటీన్ ద్వారా సరఫరాచేయడంతో కార్మికుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత నెల 28వ తేదీన సత్తుపల్లిలో జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో గుర్తింపు, ప్రాంతీయ గుర్తింపు సంఘాల నాయకులు కార్మిక వర్గానికి నాణ్యమైన భోజనంతోపాటు అల్పాహారాన్ని అందించాలని కోరడమే గాక యాజమాన్యాన్ని అంగీకరింపజేశారు. ఆ మరుసటి రోజు నుంచి కార్మిక వర్గానికి సరిపడా చేస్తున్న అల్పాహారం, భోజనం లొ ఇసుకతో పాటు బొద్దింకలు కూడా కనిపించడంతో కార్మిక వర్గం ఆందోళన వ్యక్తం చేస్తుంది. ఈ విషయంపై హెచ్ఎంఎస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సింగరేణి లో గెలిచిన సంఘాలు ఏఐటీయూసీ, ఐఎన్టియుసి సంఘాల పరిస్థితి పేరు గొప్ప.. ఊరు దిబ్బ అన్నట్టు అయ్యిందని హెచ్ఎంఎస్ నాయకులు ఆరోపించారు.సత్తుపల్లి జె.వి.ఆర్ ఓసి క్యాంటీన్ ద్వారా సింగరేణిలో కార్మికుల ఆరోగ్యం కోసం సింగరేణి కంపెనీ ఎంతో వ్యయం చేసి కార్మికుల కోసం క్యాంటీన్ టెండర్ ఇచ్చి తీసుకువస్తే కాంటీన్ లో ని ఆహారంలో ఇసుక, పురుగులు కనిపించడంతో కార్మికులు భయాందోళన గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు ప్రతి రోజు తినే ఆహారంలో సరైన నాణ్యత అనుకరణ పాటిస్తేనే ఆరోగ్యంగా డ్యూటీ చేసుకుంటారని వివరించారు. అలాంటిది సత్తుపల్లి జె.వి.ఆర్ ఓసి కాంటీన్ లో అల్పాహారం భోజనం లో ఇసుక ,పురుగులు కనిపిస్తున్నా పట్టించుకోకుండా కార్మికుల ఆరోగ్యం తో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. ఈ విషయంలో ఎవరు బాధ్యత వహిస్తారుని, గెలిచిన ఏఐటీయూసీ, గత ఏడాది28 న ,నకొత్తగూడెం లో జరిగిన డైరెక్టర్ స్ట్రక్చర్ మీటింగ్లో ప్రైవేట్ గా నడిపిస్తున్న క్యాంటీన్ లను కంపెనీనే స్వయంగా నడిపించే విధంగా నాణ్యత తో అలాగే కాంట్రాక్టు కార్మికులకు కూడా కాంటీన్ సదుపాయం కల్పించే విధంగా డైరెక్టర్ స్ట్రక్చర్ మీటింగ్ లోఅంగీకారం జరిగిందని,వాల్ పోస్టర్ లు వేసుకొని వాడావుడి సృష్టించడం జరిగిందన్నారు. కంపెనీ నిర్వహిస్తున్న క్యాంటీన్ ని 2025 ఫిబ్రవరి 1న ఇదే ఏఐటీయూసీ, ఐఎన్టియుసి సంఘాలు సత్తుపల్లి క్యాంటీన్ ను దగ్గరుండి ప్రైవేట్ వారికి అప్పగించారని వ్యాఖ్యానించారు.. ఇంత జరుగుతున్నా కూడా గెలిచిన సంఘాలు ఏఐటీయూసీ ఐఎన్టీయూసీని వ్యతిరేకించకుండా దానికి వంతపాడుతూ చోద్యం చూస్తున్నారు ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం కాంటీన్ విషయం అయ్యి కార్మికులు ప్లేట్స్ పట్టుకొని బయటికి వచ్చి తినే అల్పాహారంలో ఇడ్లీ లో ఇసుక వచ్చాయని వాపోయారు. ఇదేం కొత్త కాదుని, ఇంతకు ముందు కూడా ఇలాగే కార్మికులు తినే భోజనంలో బొద్దింక వచ్చిందిని,అలాగే వాడిన నూనెలనే మళ్ళీ మళ్ళీ వాడుతున్నారని ఆరోపించారు.ఇంట్లో వాడే మాములు గ్యాస్ సిలెండర్స్నే వాడుతున్నారని, క్యాంటీన్ లో డొమెస్టిక్ సిలెండర్ కాకుండా, కమర్షియల్ సిలిండర్లను వాడాలని తెలియదా ప్రశ్నించారు. ఇలాంటివి తరుచు జరిగినా కూడా చోద్యం చూస్తూ గెలిచిన సంఘాలు నిమ్మకు నీరెత్తకుండా ఉన్నట్టు ఉంటే కార్మికుల ఆరోగ్యం తొందరలో క్షీణీస్తోందిని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికి అయిన కళ్ళు తెరిచి ఎలాంటి అవాంఛనీయ సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని హెచ్ఎంఎస్ డిమాండ్ చేస్తుందిని పేర్కొన్నారు.గెలిచిన సంఘాలు ఈ ఘటన పైన నైతిక బాధ్యత వహించాలి అని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి సమస్యలు పునరావృతం ఊరుకోమని కార్మికుల ఆరోగ్యంతో చెలగాటం ఆడితే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందిని హెచ్చరించారు.

# రేగళ్ల రేంజ్ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎఫ్ డీఓ





**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలో కిన్నెరసాని వన్యప్రాణి విభాగం లోబాగంగా అడవిలో అభివృద్ధి పనులను జంతువులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా చెక్ డ్యాం లు పీటీలు ఏర్పాటు చేశామని. ఎఫ్ డీఓ డబ్ల్యూ ఎల్ ఎం బీ బాబు, రేగళ్ల రేంజ్ ఎఫ్ఆర్ఓ జేశ్వంత్ అన్నారు. మంగళవారం కిన్నెరసాని రేగళ్ల రేంజి పరిధిలో ఉన్న అడవిలో మర్కోడు లో నర్సరీని పరిశీలించి మల్లెపల్లి తోగులో ఉన్నటువంటి చెక్ డ్యాం వాచ్ టవర్ ను రేగళ్ల నాథ్ బీట్ లో ఉన్న పీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ సిబ్బందితో మాట్లాడుతూ ఎండాకాలంలో అడవిలో ఉన్న జంతువులకు నీటి ఎద్దడి ఉండొద్దని పీటీలలో నీరు నిల్వ ఉండే విధంగా చూడాలని, వేటగాళ్లు జంతువులను వేటాడకుండా చూసే విధంగా చూడాలన్నారు. అడవిలో ఉన్న జంతువులకు పీటిల దగ్గరకు నీరు తాగటానికి వచ్చే విధంగా ఉంటాయి కాబట్టి పీటిల దగ్గర సీసీ కెమెరా ఫుటేజ్ లను ఏర్పాటు చేశామని ప్రజలకు తెలియజేయాలని ఎవరైనా అడవిని నరికిన కొట్టిన పోడు భూములు ఏర్పాటు చేసిన వారిపై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలన్నారు. కొత్తపోడు నరికితే తక్షణమే వారికి ఉన్న పోడు భూమి పట్టాన్ని రద్దు చేయాలని ఫారెస్టు సిబ్బందితో వారన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ బీట్ అధికారులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని ప్రారంభించిన మాచర్ల శ్రీనివాస్



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)- మున్సిపాలిటీ పరిధిగిలోని 16 వ వార్డు న్యూ గొల్లగూడెం రాజీవ్ గృహకల్ప లో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మాజీ వార్డ్ కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్ మంగళవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాచర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ 24 నవంబర్ 18న శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. టెండర్లు పిలిచి నేడు ప్రారంభానికి సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యే కు వార్డు ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గంగా రాజు, కీర్తన, సత్యవతి, పవన్, వేముల శైలజ, రాజగోపాల్, రాజీవ్ గృహ కల్ప ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సీఎంఓ కలిసిన సిఐటియు బృందం



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి ప్రధాన హాస్పిటల్ నూతన సీఎంఓ ( చీఫ్ మెడికల్ ఆఫీసర్) గా డాక్టర్ కిరణ్ రాజ్ పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సిఐటియు కొత్తగూడెం బృందం సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు, కొత్తగూడెం బ్రాంచి కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందించారు. సింగరేణి కార్మికులకు మంచి వైద్య సేవలు అందించాలని ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని సిఐటియు బృందం కోరింది. దీనికి సీఎంఓ కిరణ్ రాజ్ అంతకుముందున్న అడ్మినిస్ట్రేషన్ కు భిన్నంగా వ్యవహరిస్తానని కార్మికులకు మంచి వైద్య సేవలు అందిస్తానని అందుకు యూనియన్లు సహాయ సహకారాలు ఇవ్వాలని కోరారు. నూతన సీఎంఓ ని కలిసిన వారిలో సిఐటియు బృందం సభ్యులు వై. వెంకటేశ్వరరావు, సూరం అయిలయ్య, గడల నరసింహారావు, కొత్తపల్లి రమేష్ బాబు, ఎలగొండ శ్రీరామమూర్తి, ఎలగొండ రఘు, నాగేశ్వరరావు, ఇందిర, జ్యోతి, సుందరి, భార్గవి, ప్రకాష్, సమ్మయ్య, నర్సయ్య, సుధాకర్, శాంత కుమారి తదితరులు ఉన్నారు.

# కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలి

### పిఓడబ్ల్యూ.టియుసిఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం




కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ కొత్తగూడెం పట్టణంలో పిఓడబ్ల్యూ టియుసిఐ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసారు. ఈ సందర్భంగా పిఓడబ్ల్యూ రాష్ట్ర పూర్వప్రధాన కార్యదర్శి చంద్ర అరుణ, జిల్లా కార్యదర్శి కే కల్పన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం మరోసారి దేశ ప్రజలపై పెనుబారాన్ని మోపిందని వారు మండిపడ్డారు. ఒకపక్క పేద ప్రజలకి అన్ని విధాల ఆదుకుంటున్నామని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం మూలుగే నక్క పై తాటిపట్టు పడ్డ చందంగా వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ పెంచి మధ్యతరగతి ప్రజల భారాన్ని మోపిందన్నారు. దేశ ప్రజల శ్రేయస్సు మా శ్రేయస్ అని గొప్పలు చెప్పుకుంటున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపుతూ నిత్యావసరాలు పెంచుతూ ప్రజల్ని ఆర్థికంగా నష్టపరుస్తూ మధ్యతరగతి కుటుంబాలను ఎదగనీయకుండా చేస్తుందన్నారు. ఇప్పటికైనా పెంచిన పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, లేని పక్షంలో భవిష్యత్తులో మరింత ఆందోళన కార్యక్రమాల్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు వై సావిత్రి. కోడెం దుర్గ. మునిగేల మహేశ్వరి. ముత్తమ్మ.పార్టీ జిల్లా కార్యదర్శి సభ్యులు జాటోత్ కృష్ణ. టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి పెద్ద బోయిన సతీష్. జిల్లా నాయకులు జరపల సుందర్. ఏం రాజశేఖర్ పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన




కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్)- మున్సిపాలిటీ పరిధిలోని మేదరబస్తీలోని డా. అంబేద్కర్ ఐ.టి.ఐ కళాశాల లో విధ్యార్థులకు మాదకద్రవ్యాల వియోగం వలన కలిగే దుష్పరిణామాలను ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, జవ్వాది వేంకటేశ్వర బాబు, ఇంపాక్ట్ క్లబ్ అధ్యక్షుడు, కళాశాల ప్రిన్సిపాల్ మొరళీ మోహన్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. మాదకద్రవ్యాల ఏఏ రూపాలలో దొరుకుతున్నాయి...యువతకి ఎలా అలవాటు చేస్తున్నారు...ఎలా పెడ్లర్స్ నుంచి మనల్ని మనం కాపాడుకోవాలి..దేశం మీద కలిగె ప్రభావం, వ్యక్తి మీద కలిగె ప్రభావం గురించి వివరించారు. అదేవిధంగా యువత జీవితాలను ఎలా పాడు చేసుకుంటున్నారు.. కుటుంబాలు ఎలా దెబ్బతింటున్నాయి, ఆరోగ్య పరంగా, ఆర్థిక పరంగా, కుటుంబ పరంగా, సామాజిక పరంగా ఎలాంటి దుష్పబావాలు ఏర్పడతాయి.. మత్తు ప్రభావం దొంగతనాలకు, దోపిడీలకు, హత్యలకు ఎలా దారి తీస్తుంది.. కుటుంబాలను ఎలా విచ్ఛిన్నం చేస్తుందో తెలిపారు.భవిష్యత్తు ఎలా దెబ్బతింటుంది..మాదకద్రవ్యాలకు అలవాటు పడ్డవారిని ఎలా గుర్తించాలి.. వారికి పునరావాస కెంద్రాలలో ఎలాంటి చికిత్స లభిస్తుంది..అనే అంశాలపై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల సమాచారం ఉంటె 1908 కు తెలియజేయాలని కోరారు.

# ఆర్ఎస్ఎస్ బిజెపిల ఫాసిస్ట్ మతోన్మాద విధానాలను అరికట్టాలి

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పిలుపు



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)- ఆర్ఎస్ఎస్ బిజెపిల ఫాసిస్ట్ మతోన్మాద విధానాలను అరికట్టాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పిలుపునిచ్చింది. మంగళవారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా, నిర్వహించి జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకులు కె. రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షంలు మాట్లాడుతూ దేశ కార్మిక వర్గం భద్రత కోసం, మంచి వేతనం కోసం, ట్రేడ్ యూనియన్ హక్కుల కోసం ఉద్యమిస్తుంటే, మరోవైపు రైతులు ఎంఎస్పీ కోసం, గిట్టుబాటు ధరల చట్టపరమైన హామీ,రుణ రద్దు డిమాండ్లతో పోరాడుతుంటే, ఈ పరిస్థితులలో ఆర్ఎస్ఎస్ బిజెపి, విహెచ్పి, బజరంగ్ తదితర ఆర్ఎస్ఎస్ పరివారం 1773లో చనిపోయిన ఔరంగ జేబు సమాధి గొడవను రేకెత్తించి, అమాయక హిందూప్రజలను రెచ్చగొట్టి, ఆకర్షించడానికి ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. మహారాష్ట్ర ప్రజల సమస్యలైన రైతుల ఆత్మహత్యలు ఆర్థిక ఇబ్బందులు ద్రవ్యోల్బణం నిరుద్యోగం ఆహార పదార్థాల తరల పెరుగుదల మరియు అనేక ఇతర సమస్యల నుండి దృష్టిని మళ్లించడానికి సమాధిని కూల్చివేయాలని నినాదాన్ని ఇచ్చిందన్నారు. "బాబ్రీ మసీదు వద్ద చేపట్టినట్లే హిందువులు సమాధి వద్ద కరసేవ చేస్తారు" అనేది వారి నినాదం అని, ఈ మత విద్వేష మరియు మత విభజన వ్యవహా రమును ప్రతి అసెంబ్లీ ఎన్నికల సమయంలో తీవ్రంగా సాగిస్తూ, ఆర్ఎస్ఎస్,బిజెపిలు సమాజాన్ని అత్యంత విషపూరితం చేస్తూ, ఓట్లు దండుకొని,ధ్వంసం చేస్తుందని వారు విమర్శించారు. ఫాసిస్ట్ ఆర్ఎస్ఎస్ బిజెపి భారతదేశంలోని ప్రతి మూలలో ఔరంగజేబు సమాధి పేరుతో ఒక చోట, మసీదు కింద మందిర్ ఉందని మరికొన్ని చోట్ల, హెూలీ పండుగ సందర్భంగా చాలా చోట్ల తమ మత ఎజెండా అమలు చేస్తుందని ఆయన విమర్శించారు . మోడీ ప్రభుత్వం అప్పటికే ఉన్న 44 కార్మిక చట్టాలు రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు కార్మిక చట్టాలను ప్రవేశపెట్టిందని, కొత్త కార్మిక చట్టాలు కనీస వేతనాలను సకాలంలో వేతనాలు చెల్లింపును సార్వత్రిక చేస్తాయని, అవి కార్మికుల వృత్తి భద్రతకు ప్రాధాన్యత ఇస్తాయనీ మరియు ఈ సంస్కరణలు మెరుగైన పని వాతావరణం పెద్ద వాతావరణానికి చేస్తాయని మోడీ అన్నారని, కానీ నాలుగు కార్మిక కోడులను తరచి చూస్తే నరేంద్ర మోడీ మాటలుజుమ్లా తప్ప మరోటి కాదని నిర్ధారణకు రావచ్చు అని వారన్నారు. ప్రతి భారతీయుడు కి బ్యాంకు ఖాతాలో 10 లక్షలు జమ హామీ గాల్లో కలిసిపోయిందని వారు విమర్శించారు. వ్యవసాయ రంగంలో కూడా మోడీ పాలన యొక్క అనే ప్రయత్నాలు భారత వ్యవసాయాన్ని కార్పొరేట్ కర్త చేయడానికేనని, వ్యవసాయ మార్కెటింగ్ పై జాతీయ విధాన చట్టం బిల్లు, మూడు వ్యవసాయ చట్టాలకు కార్బన్ కాపీయని వారు విమర్శించారు. తిరస్కరించబడిన కాంట్రాక్టు వ్యవసాయ ఆలోచన తిరిగి ప్రవేశ పెట్టడానికి మోడీ ప్రయత్నిస్తున్నారని, 23 వ్యవసాయ ఉత్పత్తుల కనీసం మరియు ధర గురించి ఒక ప్రస్తావన కూడా లేదనే విషయాన్ని గమనించాలని ప్రధానమంత్రి మోడీ క్రమం తప్పకుండా ఎం ఎస్ పి థా, హాయ్ ఔర్ రహే గా అని చెబుతూనే ఉన్నారని అని వారన్నారు. మార్కెట్ యార్డులు రాష్ట్ర మార్కెట్ యార్డులు గ్రామీణ హక్కులను పూర్తిగా రద్దు చేయడానికి వ్యవసాయంలోని ప్రతి విభాగంలో విదేశీ దేశీ కార్పొరేట్ ఏర్పాటుకు తలుపులు బార్ల తెరవడం మాత్రమేనని వారు విమర్శించారు. మోడీ పాలన సర్వయాత్ర దాడి కార్మిక వర్గం, రైతులకే పరిమితం కాలేదని విద్యపై కూడా దాడి చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వాలతో ఎటువంటి చర్చ లేకుండా విద్యారంగం ఫలితాల భాగస్వాములతో విస్తృత సంప్రదింపులు లేకుండా, పార్లమెంటులో కూడా సమగ్ర చర్చ లేకుండా మోడీ పాలన కొత్త విద్యా విధానం 2020ని ప్రవేశపెట్టిందని మార్కెటింగ్ పాలసీలో ఎంఎస్పీ లాగానే ఇందులో కూడా లౌకికవాదం, సమాఖ్య వాదం అనే పదాలు స్పష్టంగా లేవని కొత్త విద్యా విధానం రైల్వే 2020సారాంశం మతతత్వం ప్రైవేటీ కరణ, కేంద్రీకరణ అని వారు విమర్శించారు. ఈ విధానం సామాజిక న్యాయానికి విరోధమని, మెజారిటీ ప్రైవేట్ విద్యాసంస్థలలో రిజర్వేషన్ విధానం లేదని హిందుత్వ రాష్ట్రాన్ని నిర్మించిన ఏకాక లక్ష్యంతో రూపొందించబడిందని వారి విమర్శించారు. అందువలన మోడీ పాలన పూర్తిగా ధ్రువీ వీకరణతో పాటు అన్ని వర్గాల ప్రజలపై ముఖ్యంగా కార్మిక వర్గం మరియు రైతులపై క్రమబద్ధంగా దాడి చేస్తుందని వారు విమర్శించారు నాలుగు కార్మిక లేబర్కోడ్ లు, వ్యవసాయ మార్కెటింగ్ బిల్లు,కొత్త విద్యా విధానాలకు వ్యతిరేకంగా బహుళ సమాఖ్యవాదం, లౌకికవాదం,ప్రజాస్వామ్య రక్షణ కోసం, నవ్య ఉదార వాద ఆర్థిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మిక వర్గం, రైతులు, విద్యార్థులు, యువత, మహిళలు, మేధావులు, ఆదివాసీలు, దళితులు, మత మరియు భాషా మైనారిటీలు అందరికీ హిందుత్వ ఆశిస్తూ, హిందూత్వ ఫాసిస్ట్ శక్తులచే అణిచివేతకు, దోపిడీ గురవుతున్న అన్ని వర్గాల తరగతుల ప్రజానీకం,మిలిటెంట్ గా బహిరంగంగా శక్తివంతంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ నాయకురాలు చంద్ర అరుణ జిల్లా కార్యదర్శులకు సభ్యులు. కే కల్పన. జాటోత్ కృష్ణ గోకినపల్లి ప్రభాకర్. జిల్లా నాయకులు కల్లూరి కిషోర్. బుర్ర వెంకన్న, కోడం దుర్గ, వై సావిత్రి, టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి పెద్ద బోయిన సతీష్, సాయి, మునిగేల మహేశ్వరి, నకిరే కంటె నాగేశ్వరరావు, పిడిఎస్ యూ రాష్ట్ర నాయకులు మునిగేల శివ,పూణేం రమేష్, జర్పులసుందర్, కోటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా పూలే భారత ఆత్మ గౌరవ నినాదం



–"జ్ఞానం పొందటమే విముక్తికి మార్గం .
– విద్య తోనే స్వాతంత్ర్యం. "
–మహాత్మ జ్యోతిరావు పూలే.

జ్యోతిరావు పూలే 19వ శతాబ్దపు ప్రముఖ భారతీయ సామాజిక సంస్కర్త :ఫాదర్ ఆఫ్ ఇండియన్ సోషల్ రెవల్యూషన్, మహిళల విద్య,అణగారిన వర్గాల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహామనిషి, రచయిత, తత్వవేత్త,సామాజిక విప్లవ చైతన్య మూర్తి, మహాత్మాపూలే అని కూడా పిలువబడే జ్యోతిరావు గోవిందరావు పూలే జీవితమే ఉద్యమం. ఆలోచనలే దిశా నిర్దేశం. మహాత్మా పూలే పోరాటం సామాజిక చైతన్యపు దిక్సూచి. జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్ర పూనాలోని సతారా జిల్లాలోని కటుగున్ లో తోటమాలి కుటుంబంలో జన్మించారు. తల్లి గోవిందరావు, తల్లి చిమ్నా బాయి. హిందూ దేవత జ్యోతిబా వార్షికోత్సవం రోజున జన్మించినందున జ్యోతిబా అనే పేరు పెట్టారు. పూలే 1847లో స్కాటిష్ మిషన్ హై స్కూల్ నుండి తన ఇంగ్లీష్ పాఠశాల విద్యను పూర్తి చేశాడు. థామస్ పైన్ రాసిన " రైట్స్ ఆఫ్ మ్యాన్" అను పుస్తకాన్ని చదివి ప్రభావితం చెంది సామాజిక న్యాయం పట్ల తీవ్ర వేదనకు గురై దోపిడీ కాపాడుతున్న మహిళలు, అణగారిన వర్గాలు, కులాల కోసం న్యాయం పోరాటం చేయాలని దృఢ నిర్ణయం తీసుకున్నాడు. వీటిని ఎదుర్కొనడానికి ఏకైక పరిష్కారం మహిళలు, మరియు నిన్న కులాలకు విద్య ద్వారా మాత్రమే సాధ్యమని జ్ఞానోదయం కలిగించి, వారిని బంధ విముక్తి చేయడమే పరిష్కారం అని నమ్మాడు. 1948లో అగ్రకుల స్నేహితుని వివాహంలో జరిగిన అవమానం అతని జీవితాన్ని మలుపు తిప్పింది. ఆనాటి కుల వ్యవస్థలోని, అవమానాలను, అన్యాయాలను ఎదిరించడానికి దారితీసింది. జ్యోతిబాపూలే 1840లో సావిత్రిబాయిని వివాహం చేసుకున్నాడు తన భార్యకు చదవడం, రాయడం నేర్పించాడు. అర్హత కలిగిన ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దాడు. పూలే 1848 లో పూణేలోని భిడేవాడ లో మహిళల కోసం దేశంలోనే మొట్ట మొదటి పాఠశాలను ప్రారంభించారు. మాంగులు, మహర్ల కోసం మరొక పాఠశాలను ప్రారంభించారు. వారి స్నేహితులు ఉస్మాన్ షేక్, సోదరి ఫాతిమా షేక్ వారికి ఆశ్రయం కల్పించి తమ ప్రాంగణంలో పాఠశాల ప్రారంభించడానికి సహాయపడ్డారు. పాఠశాలకు వెళ్లే దారిలో ఆమెపై రాళ్లు విసిరి అవమానానికి గురి చేసేవారు. అయినా చలించకుండా మొక్కవోని ధైర్యంతో బాలికలకు పాఠశాల విద్యను అందించారు.

**పూలే పోరాటాలు.**

జ్యోతిబాపూలే కుల ఆధారిత వివక్షను రూపుమాపడానికి శూద్రులు మరియు అతిశూద్రుల ఐక్యత ఆవశ్యకతను ప్రతిపాదించాడు. పూలే సతీసహగమనం, బాల్యవివాహాలను వ్యతిరేకించాడు. వితంతు వివాహాలను ప్రోత్సహించాడు. 1854లో వితంతు గర్భవతులకు, వారి పిల్లల కోసం అనాథ ఆశ్రమాన్ని తెరిచిన మానవతావాది పూలే. 1863 లో శిశు హత్య నివారణ గృహాలు ప్రారంభించాడు. అస్పృశ్యత రూపుమాపడానికి, సోదర తత్వం పెంపొందించడానికి తన ఇంటి వద్ద బహిరంగ స్నాన ట్యాంక్ నిర్మించి అన్ని కులాల వారిని స్వాగతించాడు. ఇది సామాజిక సమానత్వానికి గొప్ప ఉదాహరణ.
తన వ్యక్తిగత నీటి బావిని అన్ని వర్గాల ప్రజలకు వినియోగించుకునేలా అవకాశం కల్పించాడు. విద్య, సమానత్వం, స్వేచ్ఛ కావాలని ఆకాంక్షించాడు. 1877లో పూనా కరువు ప్రాంత అనాథ పిల్లల కోసం" విక్టోరియా అనాథాశ్రమం" స్థాపించడంలో కీలక పాత్ర వహించారు. 1882లో" విలియం హంటర్ కమిషన్" ఎదుట గ్రామాల్లో ప్రాథమిక విద్య తప్పనిసరి చేయాలని, అణగారిన వర్గాలకు ఉద్యోగాలు కల్పించాలని, వసతి గృహాల్లో మరియు విద్యాలయాల్లో ఉచిత వసతి, ప్రవేశం కల్పించాలని డిమాండ్ చేశారు. దేవదాసి వ్యవస్థను రూపుమాపడానికి కృషి చేశారు, పేద పిల్లలకు ఆహార కేంద్రాలు ఏర్పాటు చేశారు, బాంబే మిల్ హ్యాండ్స్ అసోసియేషన్ ను ప్రారంభించారు. 1882 మార్చి 2న బ్రిటీష్ డ్యూక్ ముందు పేద ప్రజలకు ఉచిత విద్య అందించాలని విజ్ఞప్తి చేశారు.

**మహాత్మా పూలే రచనలు**

పూలే తన రచనల ద్వారా సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై గళం ఎత్తి వారిలో సామాజిక స్పృహ కలిగించాడు. 1873లో "గులాం గిరి "అనే పుస్తకాన్ని రాశాడు అమెరికాలో నల్లజాతి బానిసలను విడిపించడానికి పోరాడిన అమెరికన్ లందరికీ జ్యోతిరావు పూలే గులాంగిరి ని అంకితం చేశారు.కులాధారిత తత్వాన్ని విమర్శిస్తూ దళిత హక్కులకు పునాదివేసిన గ్రంథం. కుల వ్యవస్థను మానసిక బానిసత్వంగా వర్ణించాడు. బానిసత్వంపై పోరాటానికి పిలుపునిచ్చారు ."శెట్కార్ యాచ ఆసూద్"గ్రంథంలో వడ్డీ వ్యాపారులు, భూస్వాముల దోపిడీ విధానాలను విమర్శించాడు. రైతులు, కార్మికుల అణిచివేత దుస్థితి పై విమర్శనాత్మక పుస్తకం రాశారు."తృతీయ రత్న" లో సామాజిక అన్యాయాలపై, విద్య, మానవ హక్కులు ,మూఢనమ్మకాలపై దృష్టి సారించారు. "సార్వజనిక సత్య ధర్మ" పుస్తకంలో మతం, సామాజిక న్యాయం,మానవతా విలువలను ఉద్బోధించారు. జ్యోతిబాపూలే 1873 సెప్టెంబర్ 24న సత్యశోధక్ సమాజ్ అనే సంస్కరణ సంఘాన్ని స్థాపించారు. దీని ప్రాథమిక లక్ష్యం సత్యాన్వేషణ. శూద్రులు, దళితులు,అణగారిన వర్గాలకు సమాన హక్కులు కల్పించాలని,కుల వ్యవస్థ రూపుమాపాలని ఈ వేదిక ముఖ్య లక్ష్యం. ఇది కులాల మధ్య సమానత్వాన్ని ప్రచారం చేసింది. ఎన్నో కులాల ప్రజలకు సామాజిక న్యాయం మరియు మానవ హక్కులను కాపాడడానికి అంకితం చేయబడింది. సాంప్రదాయ వర్ణ వ్యవస్థ వెలుపల ఉన్న వ్యక్తులను వర్ణించడానికి "దళిత్ " (విరిగిన,నలిగిన) అనే( మరాఠీ ) పదాన్ని పరిచయం చేసిన ఘనత పూలేకు దక్కుతుంది. రైతులకు భూమి హక్కులు, అధిక భూమి పన్నులకు వ్యతిరేకంగా గళమెత్తి "కిసాన్ కా కోడ్" అనే విధానాన్ని సమర్థించారు. 1875 లో షేట్కారీ అసోసియేషన్ ను స్థాపించారు. 20వ శతాబ్దంలో కుల సంస్కరణ ఉద్యమాన్ని పశ్చిమ భారతంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు దక్షిణ భారతంలో ఇవి రామస్వామి నాయకర్ ముందుకు తీసుకెళ్లారు. వారి రచనలు కుల సంస్కరణ ఉద్యమాలకు ప్రేరణనిచ్చాయి. కుల వివక్షత ప్రభావాలను తొలగించడానికి నేటికీ కొనసాగుతున్న ప్రయత్నాలు ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తున్నాయి. 1888 మే 11న మహారాష్ట్రలో సామాజిక కార్యకర్త విఠల్ రావు కృష్ణాజీ వందేకర్ జ్యోతిరావు పూలేకు" మహాత్మా" అనే బిరుదును ప్రధానం చేశారు. జ్యోతిబా పూలే 63 సంవత్సరాల వయసులో పక్షవాతానికి గురై అనారోగ్యంతో 1890 నవంబర్ 28న పూణే లో పరమపదించారు. సామాజిక సంస్కరణలకు జ్యోతిబాపూలే చేసిన కృషి సామాజిక కళంకానికి వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం భారతీయ సమాజంపై చెరగని ముద్రవేసింది. కులం, వర్ణం,రంగు ఆధారంగా పాతుకుపోయిన వివక్షతా విధానాలపై ఆయన చేసిన పోరాటం అసామాన్యం. పూలే ప్రతిపాదించిన పౌర సమానత్వం నేడు భారత రాజ్యాంగంలోని మూల సూత్రాలుగా మారాయి. సామాజిక కట్టుబాట్ల పరివర్తన కోసం, అణచివేత సంకెళ్లను విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నించిన మొట్టమొదటి భారతీయ సంఘసంస్కర్త. మహాత్మా పూలే పోరాటాల ఫలితం తోనే నేడు వెనుకబడిన వర్గాల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయి. సమాన హక్కుల కోసం కుల వివక్షత,అసమానతలపై వారి పోరాటం,అంకితభావం భవిష్యత్ తరాలకు ప్రేరణ మరియు స్ఫూర్తిదాయకం. వారి ఆశయాలను ముందు తరాలకు తీసుకువెళ్లటమే వారికి మనం అర్పించే ఘన నివాళి.

## వృత్తి శిక్షణా సంస్థల నుండి దరఖాస్తులు ఆహ్వానం....

**–జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖఅధికారి పురంధర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
క్రిస్టియన్ మైనారిటీల కొరకు వివిధ రంగాలలో వృత్తి శిక్షణ ఇచ్చి ఉద్యోగ కల్పన కొరకు వృత్తి శిక్షణ సంస్థ(ట్రైనింగ్ పార్ట్ నర్)లుగా నియమించుటకు గాను వృత్తి శిక్షణ సంస్థల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వృత్తి శిక్షణ సంస్థలు జాతీయ నైపుణ్య అభివృద్ధి సంస్థ (NSDC) /టాస్క్(TASK)/ ఈ.జి.ఎం.ఎం. (EGMMS (MEPMA)/NI-MSME) తో గుర్తింపు, అనుసంధానం అయి ఉండాలని, లేదా డి.డి. యు.జి.కె.వై., పి.ఎం.కె.వై., పి.ఎం.కె.వి.వై., పి.ఎం.కె.కె. మినిస్ట్రీ ఆఫ్ మైనారిటీ అఫ్పైర్స్ కేంద్ర ప్రభుత్వ మొదలగు వారిచే ట్రైనింగ్ పార్టర్ గా ఉన్న వృత్తి శిక్షణ సంస్థలు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.అర్హత కలిగిన వృత్తి శిక్షణ సంస్థలు తమ దరఖాస్తులను తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, గృహ కల్ప రెండవ అంతస్తు, ఎం.జె.రోడ్, నాంపల్లి, హైదరాబాద్ లో తమ పూర్తి వివరాలతో (2) సెట్ దరఖాస్తులను ఏప్రిల్ 12 లోగా సమర్పించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రేపు జడ్పీ మీటింగ్ హాలులో వీరనారి మణుల సదస్సు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
వీరనారి మణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన స్థానిక జిల్లా పరిషత్ కాన్ఫరెన్స్ హాలులో మహిళలు, విద్య ,చట్టాలు పరిష్కార మార్గాలు అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి సమితి నాయకులు షేక్ నజీమా ,భూక్య జ్యోతి , స్పందన, విజయ లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ మాసం మహనీయుల జయంతి మా సో త్సవాల గా జరిపే క్రమంలో సాంఘిక సామాజిక విప్లవకారుడు పూలే , రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లను స్మరించుకుంటూ పైన పేర్కొన్న అంశాలపై స్త్రీ సాధికారత దిశగా దశ ది శ నిర్మాణాలు , ఉద్యమాలు, పోరాటాలు , అవగాహన నేపథ్యంలో తలపెట్టిన ఈ విజయవంతం చేసేందుకు అత్యధిక సంఖ్యలో మహిళలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

## గురుకుల జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరుటకు మే 10న ప్రవేశ పరీక్ష నిర్వహణ....

**–గురుకుల విద్యాలయ ఖమ్మం జిల్లా సమన్వయ అధికారిణి రమ**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
తెలంగాణ గురుకుల (రెసిడెన్షియల్) జూనియర్ కళాశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం (ఇంగ్లీష్ మీడియం) ఎంపీసీ, బైపిసి, ఎంఈసి గ్రూప్ లలో చేరుటకు మే 10న ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12-30 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలంగాణ గురుకుల విద్యాలయ ఖమ్మం జిల్లా సమన్వయ అధికారిణి బి. రమ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర వివరాలు, హాల్ టికెట్ డౌన్ లోడ్ చేసుకొనుటకు www.tgrjdc.cgg.gov.in వెబ్ సైట్ చూడాలని, 040- 24734899, 9490967222, 8008118813 నందు సంప్రదించాలని బి. రమ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరు కృషి చేయాలి- జిల్లా అధ్యక్షులు. పువ్వాళ్ల



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–**
మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీరస్తు ఫంక్షన్ హాల్ లో మంగళవారం వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. జై బాపూ , జై భీమ్, జై సంవిదాన్, సమావేశానికి మండల నాయకులు, కార్యకర్తలు,హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ హాజరై మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని ప్రజల హక్కులను కాలరాస్తుందని అన్నారు. మహాత్మా గాంధీ, అంబేద్కర్ సిద్ధాంతాలను దేశ ప్రజలు కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేయాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాన్ని సాధించేందుకు రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బందారు నరసింహారావు,డి సీసీబి.డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి ,చావా రామకృష్ణ ,పిసిసి సభ్యులు శీలం ప్రతాప్ రెడ్డి, బొగ్గుల గోవర్ధన్ రెడ్డి,అనుమోలు వెంకటకృష్ణారావు,శీలం శ్రీనివాస్ రెడ్డి, కంచర్ల వెంకట నరసయ్య,కడియం శ్రీనివాసరావు, మల్లెల లక్ష్మణరావు, పంబి శివ, వేమిరెడ్డి.అనురాధ,యన్నం పిచ్చిరెడ్డి,గుడేటి బాబురావు, శీలం వెంకట్రామిరెడ్డి, దేవరకొండ శ్రీను , దేవరకొండ రాజీవ్ గాంధీ,బుర్ర వెంకటనారాయణ ,బొబ్బిళ్ళపాటి బాబురావు, ఎస్.కిషోర్, షేక్ జానీ భాష , వివిధ గ్రామాల అధ్యక్ష,కార్యదర్శులు, పాల్గొన్నారు.